



# ప్రతి రోజు
తెలుగు దిన పత్రిక

PRGI No: TNBIL/25/A0852
PRATI ROJU
www.pratiroju.in
8608296990






సంపుటి : 01 | సంచిక : 255 | పేజీలు : 08 | CHENNAI | గురువారం | 26 - 02 - 2026 | వెల : 5


Volume : 01 | Issue : 255 | Pages 08 | CHENNAI | Thursday | 26 - 02 - 2026 | Price : Rs. 5

CIRCULATED By: CHENNAI, CHITHOOR, GUNTUR, HYDERABAD, KRISHNA, NELLORE, PRAKASAM, VIJAYAWADA, VIZAG, WEST GODAVARI


## కల్తీ నెయ్యితో

# 20 కోట్ల లడ్డూలు

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో 20 కోట్ల లడ్డూలు కల్తీ నెయ్యితో చేశారు
- ఇది మహాపచారం... గత ప్రభుత్వ పెద్దలు బాధ్యత తీసుకోకపోవడం దుర్మార్గం
- కల్తీ నెయ్యిపై సీఎం చంద్రబాబు
- టీటీడీ నెయ్యి సరఫరాలో భారీ కుంభకోణం జరిగిందన్న సీఎం చంద్రబాబు
- పక్కా ప్రణాళికతో నిబంధనలు మార్చి అనర్హులైన సంస్థలకు టెండర్లు
- జంతువుల కొవ్వు, రసాయనాలతో కల్తీ నెయ్యి తయారు చేశారని ఆరోపణ
- సిట్ నివేదికలోని అంశాలను, ఆధారాలను అసెంబ్లీలో బయటపెట్టిన ముఖ్యమంత్రి
- టీటీడీ చైర్మన్ పీఏ ఖాతాలో రూ.4.69 కోట్ల లంచం డబ్బు దొరికిందన్న చంద్రబాబు



అమరావతి :

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో గత ప్రభుత్వ హయాంలో జరిగిన నెయ్యి సరఫరాలో భారీ కుంభకోణం జరిగిందని, ఇది దేవుడికే అపచారం చేసిన మహా పాపమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపించారు. మంగళవారం శాసనసభలో ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నివేదికలో సంచలన విషయాలు ఆధారాలతో సహా ఉన్నాయని అన్నారు. పక్కా ప్రణాళికతో, వ్యవస్థీకృతంగా ఈ స్కామ్‌కు - మిగతా 2 లో

## బొత్స వ్యాఖ్యలు

# తీవ్ర అభ్యంతరకరం

- మండలిలో మంత్రి నారా లోకేశ్
- శాసనమండలిలో సోము వీర్రాజుపై బొత్స సత్యనారాయణ వ్యక్తిగత వ్యాఖ్యలు
- బొత్స వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని మండిపడ్డ మంత్రి నారా లోకేశ్
- ఆ వ్యాఖ్యలను సభా రికార్డుల నుంచి తొలగించాలని ఛైర్మన్‌ను కోరిన వైనం
- వాకౌట్ చేయడం బొత్సకు ఫ్యాషన్ గానే కాకుండా,ప్యాషన్‌గానూ మారిందంటూ విమర్శ



అమరావతి :

శాసనమండలిలో బీజేపీ ఫ్లోర్ లీడర్ సోము వీర్రాజును ఉద్దేశించి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలపై ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ వ్యాఖ్యలు వ్యక్తిగత దాడి కిందకే వస్తాయని, వాటిని తక్షణమే సభా రికార్డుల నుంచి తొలగించాలని ఛైర్మన్‌ను డిమాండ్ చేశారు. వాస్తవాలు వినే ఓపిక లేక వాకౌట్ చేయడం ప్రతిపక్ష నేత బొత్సకు ఫ్యాషన్ గానే కాకుండా, ప్యాషన్‌గానూ - మిగతా 2 లో

## గత ప్రభుత్వ అధినేత

# తప్పు చేశారని నేనెప్పుడూ చెప్పలేదు



- కల్తీ నెయ్యి వ్యవహారంపై పవన్ కల్యాణ్
- తిరుమల లడ్డూ నెయ్యి కల్తీకి గత టీటీడీ పాలకమండలే పూర్తి బాధ్యత వహించాలన్న పవన్
- నెయ్యిలో పాలు లేవని, రసాయనాలతో తయారు చేశారని సిట్ నివేదిక తేల్చిందని వెల్లడి
- తమకు నచ్చిన సంస్థకు కాంట్రాక్ట్ ఇచ్చేందుకు టెండర్ నిబంధనలు మార్చారని ఆరోపణ
- హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు అందరూ ఏకతాటిపై ఖండించాలని పిలుపు

అమరావతి :

తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యి కల్తీ వ్యవహారంలో గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని తాను ఎప్పుడూ నిందించలేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఆనాడు నియమితులైన టీటీడీ పాలకమండలిదే పూర్తి బాధ్యత అని పేర్కొన్నారు.

అసెంబ్లీలో ఈ అంశంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ, దోషులను వెనకేసుకు రాకుండా, చట్ట ప్రకారం విచారణకు సహకరించాలని సూచించారు. ఈ వ్యవహారంపై సీఎం చంద్రబాబు ఎన్డీఏ సమావేశంలో నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్డీడీబీ) నివేదికను ప్రస్తావించిన తర్వాతే - మిగతా 2 లో

## డీజీపీ ఎదుట

# లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు


2 లో..

- దేవ్‌జీ, బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డి
- డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు
- లొంగిపోయిన అగ్రనేతలు దేవ్‌జీ, బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డి
- మావోయిస్టు నేతలు అజ్ఞాతం వీడటంతో ముగిసిన దండకారణ్య పోరు


2 లో..

# చెల్లికి ప్రమోషన్.. కూతురుకు వారసత్వం

- ఉత్తర కొరియాలో కిమ్ సోదరికి కీలక పదోన్నతి
- అధికారంపై పట్టు బిగిస్తున్న కిమ్ కుటుంబం
- కిమ్ వారసురాలిగా ఆయన కుమార్తె జు ఏ

# అమెరికా అతిపెద్ద యుద్ధనౌకలో వింత కష్టాలు

- ఇరాన్‌తో ఉద్రిక్తతల నడుమ టాయిలెట్లతో తిప్పలు!
- అమెరికా యుద్ధనౌక జెరాల్డ్ ఫోర్డ్‌లో సమస్యలు
- నౌకలోని టాయిలెట్లు, మురుగునీటి వ్యవస్థ తరచూ విఫలం
- గడువుకు మించి సముద్రంలోనే ఉండటంతో సిబ్బంది మానసిక ఒత్తిడి
- కొందరు నావికులు నేవీని విడిచిపెట్టే ఆలోచనలో ఉన్నట్లు కథనం
- ప్లంబింగ్ సమస్యలతో సిబ్బంది రోజుకు 19 గంటల వరకు పని


2 లో..

## ఆ వెయ్యి కోట్లు

# ఎక్కడ్నించి తెచ్చావు

- రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్
- ఆదిలాబాద్ జైలులో బాల్క సుమన్ ను పరామర్శించిన కేటీఆర్
- గాంధీ కుటుంబానికి వేల కోట్లు పంపుతున్నారని రేవంత్ సర్కార్‌పై ఆరోపణ
- ఆ వెయ్యి కోట్లు నీ అయ్యా సొమ్మా అని ముఖ్యమంత్రిని ప్రశ్నించిన వైనం
- రైతు బంధు, రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శ
- పాలనను వదిలేసి దోపిడీకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని ధ్వజం
- సీఎం అవినీతిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని నిలదీత




హైదరాబాద్ :

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో పాలనను పూర్తిగా గాలికొదిలేసి, దోపిడీయే లక్ష్యంగా కాంగ్రెస్ సర్కార్ పనిచేస్తోందని, తెలంగాణ ప్రజల సొమ్మును ఢిల్లీలోని గాంధీ కుటుంబానికి తరలిస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఆదిలాబాద్ జైలులో ఉన్న చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పరామర్శించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా సమస్యలపై కాకుండా, రేవంత్ రెడ్డి గాంధీ కుటుంబానికి - మిగతా 2 లో

## రిజర్వేషన్ల అంశం

# తేలాకే ముందుకు!

- తెలంగాణలో మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు
- కేంద్రంలో రిజర్వేషన్ల అంశం తేలాకే ముందుకు!
- మంత్రివర్గ సమావేశంలో అధికారిక ఎజెండా, పరిషత్ ఎన్నికల అంశాలపై చర్చ
- బీసీ రిజర్వేషన్ల అంశంపై అసెంబ్లీ తీర్మానంపై కేంద్రం నిర్ణయానికై ఎదురుచూపు
- విషయం తేలితే పరిషత్ ఎన్నికలకు వెళ్లే అవకాశం
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అధికార కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే
- కేంద్ర ప్రభుత్వం ఏదో ఒకటి తేల్చిన తర్వాతే మండల, జిల్లా పరిషత్ ఎన్నికలకు వెళ్లే యోచనలో తెలంగాణ ప్రభుత్వం




హైదరాబాద్ :

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అధికార కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా బీసీలకు కేటాయిస్తామన్న రిజర్వేషన్ల కల్పనపై కేంద్ర ప్రభుత్వం ఏదో ఒకటి తేల్చిన తర్వాతే మండల, జిల్లా పరిషత్ ఎన్నికలకు వెళ్లే యోచనలో తెలంగాణ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రివర్గ సమావేశంలో అధికారిక ఎజెండాపై పరిషత్ ఎన్నికలతో పాటు మరికొన్ని రాజకీయ అంశాలపై చర్చలు జరిపినట్లు తెలిసింది. - మిగతా 2 లో

# సంపాదకీయం

## ట్రంప్ అరాచకానికి బ్రేక్



'అరాచకం సద్దుమణిగింది... దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దూకుడుకు కళ్లెం పడింది' అని అమెరికా ప్రజలంతా ఊపిరి పీల్చుకుని 24 గంటలు గడవకముందే మళ్లీ సమస్య మొదటికొచ్చింది. 1977 నాటి అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం(ఐఈఈపీఏ) కింద నిరుడు ఏప్రిల్ నుంచి సుంకాలు విధిస్తున్న ఆయన చర్యలు చెల్లబోవని అమెరికా సుప్రీంకోర్టు శుక్రవారం 63 మెజారిటీతో తీర్పునివ్వగా, దాన్ని వమ్ము చేస్తూ ట్రంప్ కొత్తగా అన్ని దేశాలపైనా 15 శాతం అదనపు సుంకాలు విధించారు. తీర్పునిచ్చిన న్యాయమూర్తుల్ని మూర్ఖులుగా, దేశభక్తి లోపించిన వారిగా నిందించారు. పలు వ్యాపార సంస్థలతోపాటు 12 రాష్ట్రాలు దాఖలు చేసిన పిటిషన్లపై వెలువడిన ఈ తీర్పువల్ల ధరలు తగ్గి జనం లబ్ధి పొందుతారు. చాలా సందర్భాల్లో సుప్రీంకోర్టు ట్రంప్‌కు అనుకూలంగా తీర్పులిస్తూ వచ్చింది. ఏడాది కాలంలో అది మొత్తం 26 తీర్పులు వెలువరించగా, అందులో 21 ప్రభుత్వ నిర్ణయాలను సమర్థించేవే. ఇందులో అత్యధికం అప్పీళ్ల రూపంలో వచ్చినవి. 2020 అధ్యక్ష ఎన్నికల్లో ఓటమి పాలైనప్పుడు ప్రజల తీర్పును వమ్ముచేయటానికి ప్రయత్నించారన్న ఆరోపణలతో నమోదైన కేసు నుంచి ట్రంప్‌కు తొలి ఉపశమనం దొరికింది. నిరుడు మార్చిలో వలసదారులను బలవంతంగా వెనక్కి పంపే నిర్ణయాన్ని కింది కోర్టులు కొట్టివేయగా, సుప్రీంకోర్టు సమర్థించింది. మొన్న డిసెంబర్‌లో మాత్రం ఇల్లినాయిస్ నేషనల్ గార్డును స్వాధీనంలోకి తీసుకోవటం, షికాగో అభీష్టానికి భిన్నంగా అక్కడికి పంపటాన్ని తప్పుబట్టింది. నిజానికి గత వారం ట్రంప్‌కు 'అన్నీ మంచి శకునములే...' అన్నట్టు మొదలైంది. అమెరికాలో 3,600 కోట్ల డాలర్ల పెట్టుబడులకు అనుమతిస్తూ జపాన్ గత మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. అధిక సుంకాలను 35 శాతానికి పరిమితం చేయటానికి అమెరికా అంగీకరించినందుకు ఈ నిర్ణయం తీసుకుంది. అలాగే అధిక సుంకాలను 32 శాతం వద్దే ఆపుతామన్న ట్రంప్ హామీకి కృతజ్ఞతగా గురువారం ఇండొనేసియా అధ్యక్షుడు దేశంలోని కీలక రంగాల్లో అమెరికా సంస్థల ప్రవేశానికి మార్గం సుగమం చేస్తూ ఉత్తర్వు నిచ్చారు. వెంటనే 'అమెరికా మళ్లీ గెలుస్తోంది' అంటూ ట్రంప్ ట్రూత్ మాధ్యమం ద్వారా తెగ సంబరపడ్డారు. తీరా సుప్రీంకోర్టు తీర్పుతో ఆ సుంకాలు కాస్తా రద్దయ్యాయి. ఆ తీర్పు అనంతరం ట్రంప్ పెంచిన సుంకాలు కేవలం 15 శాతం కావటంతో ఆ రెండు దేశాలూ తమ నిర్ణయాలకు సహజంగానే పశ్చాత్తాప పడుతున్నాయి. మన దేశం సైతం పునరాలోచనలో పడిందని మీడియా కథనాలు చెబుతున్నాయి. సోమవారం నుంచి వరుసగా మూడు రోజులపాటు మన ప్రతినిధి బృందం అమెరికా అధికారులతో జరపవలసిన చర్చలు వాయిదా పడ్డాయి. వియత్నాం 20 శాతం అదనపు సుంకా లకు అంగీకరించగా, ఇప్పుడది 15 శాతానికి తగ్గింది. ఇంకా దక్షిణ కొరియా, తైవాన్, మలేసియా వంటి దేశాలతోపాటు అమెరికా మిత్రదేశాలు కూడా తలపట్టుకుంటున్నాయి. కాకపోతే ఒప్పందాల్ని రద్దుచేసే సాహసానికి దిగలేదు. నిరుడు 27 దేశాల యూరోపియన్ యూనియన్(ఈయూ) 15 శాతం సుంకాలకు అంగీకరిస్తూ ఒప్పందం కుదుర్చుకోగా, ట్రంప్ వాటిపై సైతం కొత్తగా 15 శాతం అదనపు సుంకాల భారం మోపారు. తన అరాచక నిర్ణయాలను సుప్రీంకోర్టు అంగీకరిస్తుందని ట్రంప్ గట్టిగా నమ్మారు. అందుకే వీలుచిక్కినప్పుడల్లా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని పొగుడుతూ వచ్చారు. అమెరికాలో న్యాయమూర్తుల నియామకాల్లో అధికార పక్షం ముద్ర బహిరంగ రహస్యం. ఆ రకంగా చూస్తే మొత్తం 9 మంది న్యాయమూర్తుల్లో ప్రధాన న్యాయమూర్తి, మరో అయిదుగురు రిపబ్లికన్ అనుకూలురు. ముగ్గురు మాత్రమే డెమాక్రాటిక్ పార్టీకి చెందినవారు. ఏదేమైనా ట్రంప్ తాజా సుంకాలు 150 రోజులు మాత్రమే అమల్లో ఉంటాయి. ఈలోగా ప్రతినిధుల సభ ద్వారా తన పంతం నెగ్గించుకోవటం ఆయనకు కష్టమే. ట్రంప్ రేటింగ్ పడిపోయి, వచ్చే నవంబర్ మధ్యంతర ఎన్నికల్లో పార్టీ ఊడ్చిపెట్టుకుపోవటం ఖాయం అన్న సర్వేలు వెలువడుతున్న నేపథ్యంలో రిపబ్లికన్లు ఏం చేస్తారన్నది చూడాలి. మొత్తానికి సుప్రీంకోర్టు చెప్పినా సరే... దేశాన్ని అనిశ్చితిలో పడేసే తన ధోరణి మారబోదని ట్రంప్ తేల్చిచెప్పారు.

## చెల్లికి ప్రమోషన్.. కూతురుకు వారసత్వం

**మొదటిపేజీ తరువాయి –** ఉత్తర కొరియాలో అప్రతిహత అధికారాన్ని చెలాయిస్తున్న కిమ్ కుటుంబం, దేశంపై తన పట్టును మరింత పటిష్ఠం చేసుకుంటోంది. అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ సోదరి కిమ్ యో జోంగ్‌కు కీలక పదోన్నతి లభించడమే ఇందుకు నిదర్శనం. దేశ భవిష్యత్ విధానాలను నిర్దేశించేందుకు జరుగుతున్న వర్కర్స్ పార్టీ కాంగ్రెస్ సమావేశాల వేదికగా ఈ పరిణామం చోటుచేసుకుంది. ఈ పరిణామం కిమ్ కుటుంబ పాలన మరింత బలపడుతోందన్న సంకేతాలను స్పష్టంగా పంపుతోంది. అధికారిక కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ (కేసీఎన్ఏ) నివేదిక ప్రకారం ఇప్పటివరకు వర్కర్స్ పార్టీ ఆఫ్ కొరియా సెంట్రల్ కమిటీలో వైస్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్‌గా ఉన్న కిమ్ యో జోంగ్‌ను ఇప్పుడు ఓ డిపార్ట్‌మెంట్‌కు డైరెక్టర్‌గా నియమించారు. అయితే, ఆమెకు ఏ విభాగాన్ని కేటాయించారనే దానిపై స్పష్టత రాలేదు. ఐదేళ్ల తర్వాత జరుగుతున్న ఈ పార్టీ కాంగ్రెస్ సమావేశాల్లో కిమ్ జోంగ్ ఉన్ పార్టీ జనరల్ సెక్రటరీగా తిరిగి ఎన్నికయ్యారు. మరోవైపు కిమ్ జోంగ్ ఉన్ తర్వాత ఆయన వారసురాలిగా టీనేజ్ కుమార్తె కిమ్ జు ఏను సిద్ధం చేస్తున్నట్లు కనిపిస్తోందని దక్షిణ కొరియా గూఢచార సంస్థ ఇటీవల అంచనా వేసింది. ఇది నిజమైతే 1940ల నుంచి కొనసాగుతున్న కిమ్ కుటుంబ పాలన భవిష్యత్తులోనూ కొనసాగనుంది. కిమ్ కుటుంబంలో ఇతర సభ్యుల జీవితాలు విషాదాంతమైన నేపథ్యంలో కిమ్ యో జోంగ్ ఉన్నత స్థానానికి చేరుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. కిమ్ జోంగ్ ఉన్ తన సోదరుడు, రాజకీయ ప్రత్యర్థి అయిన కిమ్ జోంగ్ నామ్‌ను 2017లో హత్య చేయించారని బలమైన ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం పార్టీ కాంగ్రెస్ సమావేశాల్లో దేశ దీర్ఘకాలిక లక్ష్యాలపై చర్చిస్తున్నట్లు కేసీఎన్ఏ తెలిపింది. అయితే, అమెరికాతో విధానం, అణ్వస్త్ర ప్రణాళికలపై కిమ్ జోంగ్ ఉన్ ఇంకా ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. దేశ అణు యుద్ధ నిరోధక సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే ప్రణాళికలను ఈ సమావేశంలో స్పష్టం చేస్తానని ఆయన గత నెలలో ప్రకటించిన విషయం తెలిసిందే.

## డీజీపీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు



**మొదటిపేజీ తరువాయి –** తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మావోయిస్టు అగ్రనేతలు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో అగ్రనేత దేవ్‌జీ, బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డిలు ఉన్నారు. లొంగిపోయిన నలుగురు మావోయిస్టులకు డీజీపీ రివార్డు చెక్కులను అందించారు. జగిత్యాల జైత్రయాత్రతో దేవ్‌జీ : దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి ప్రస్తుతం మావోయిస్టు పార్టీ సెక్రటరీగా ఉన్నారు. తిప్పిరి తిరుపతి జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన వ్యక్తి. కోరుట్లలో ప్రాథమిక విద్య, కరీంనగర్‌లో ఇంటర్ విద్యాభ్యాసం పూర్తి చేశారు. ఇంటర్ చేసేటపుడు విప్లవ రాజకీయాల పట్ల ఆకర్షితులయ్యారు. కరీంనగర్, కోరుట్ల ఆర్ఎస్‌యూ అధ్యక్షుడిగా పనిచేసిన తిరుపతి 1978లో జగిత్యాల జైత్రయాత్రతో ఆకర్షితుడయ్యాడు. అనంతరం1982లో సీపీఐఎంఎల్ పీపుల్స్ వార్‌లో చేరి 1984లో గణపతి సూచనలు చేయగా తిరుపతి, మల్లా రాజిరెడ్డి దండకారణ్యానికి వెళ్లారు.

**సెంట్రల్ మిలిటరీ కమిషన్ :** మహారాష్ట్ర దండకారణ్యంలో దేవ్‌జీ అజ్ఞాత జీవితం గడిపారని డీజీపీ పేర్కొన్నారు. తిరుపతి గడ్చిరోలి జిల్లా కార్యదర్శిగా దేవ్‌జీ పనిచేశాడని 2001లో సెంట్రల్ కమిటీ కార్యదర్శిగా పదోన్నతి పొందినట్లు తెలిపారు. మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడిగా నియమితులయ్యి 2017లో సెంట్రల్ మిలిటరీ కమిషన్ పూర్తి ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు చేపట్టినట్లు ఆయన వివరించారు. మల్లోజుల వేణుగోపాల్ బయటకు వచ్చాక మావోయిస్టు అధికార ప్రతినిధిగా దేవ్‌జీ వ్యవహరించారని, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ ఇన్‌ఛార్జ్‌గా దేవ్‌జీ వ్యవహరిస్తున్నారని డీజీపీ వెల్లడించారు.

# కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలు

**మొదటిపేజీ తరువాయి –** పాల్పడ్డారని, శ్రీవారి నైవేద్యానికి వాడే నెయ్యిని ప్రమాదకరమైన రసాయనాలు, జంతువుల కొవ్వుతో కల్తీ చేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. దేవుడి విషయంలో జరిగిన ఈ మహా పాపంపై గత ప్రభుత్వ పెద్దలు బాధ్యత తీసుకోకుండా, బుకాయించడం దుర్మార్గమని ఆయన వ్యాఖ్యానించారు.

**వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో 20 కోట్ల లడ్డూలు కల్తీ నెయ్యితో చేశారు**

2019–24 మధ్యకాలంలో 20 కోట్ల లడ్డూలు కల్తీ నెయ్యితో చేశారని సీఎం అన్నారు. 59.71 లక్షల కేజీల కల్తీ నెయ్యి వినియోగించారని ఇంక రూ.234.51 కోట్ల నిధుల అక్రమాలు జరిగాయని వివరించారు. అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారని ల్యాబ్‌లకు కన్నుకప్పి టెండర్లు దక్కించుకున్నారని వెల్లడించారు. 23.01.2026న సీబీఐ ఛార్జిషీట్ వేసిందని తెలిపారు. ఇంక కల్తీ నెయ్యి తయారీకి చాలా రసాయనాలు వాడారని అన్నారు. మోనో గ్లిసరైడ్స్, లాక్టిక్ యాసిడ్ యానిమల్ వెజిటబుల్ ఫ్యాట్ నుంచి వస్తుందని, రంగు కోసం బీటా కెరొటిన్, వాసన కోసం ఎపిటిక్ యాసిడ్ ఈస్టర్, నెయ్యిలా కనిపించడానికి సింథటిక్ ఫ్లేవర్, నురుగు రావడానికి లబ్సా యాసిడ్ డిజర్టెంట్‌లో వాడతారని సీఎం వివరించారు.

**నిబంధనల మార్పుతో మొదలైన కుట్ర :** ఈ కుంభకోణానికి బీజం టెండర్ నిబంధనల మార్పుతోనే పడిందని చంద్రబాబు వివరించారు. తమకు అనుకూలమైన, అనర్హత ఉన్న సంస్థలకు కాంట్రాక్ట్ కట్టబెట్టేందుకు గత ప్రభుత్వం నిబంధనలను పూర్తిగా నీరుగార్చిందని ఆరోపించారు. రోజుకు 4 లక్షల లీటర్ల పాలు సేకరించాలనే నిబంధనను పూర్తిగా తొలగించారు. నెయ్యి తయారీలో అనుభవాన్ని మూడేళ్ల నుంచి ఏడాదికి కుదించారు. డైరీల వార్షిక టర్నోవర్‌ను రూ.250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు తగ్గించారు. సాంకేతిక అధ్యయనం, ఫీల్డ్ విజిట్ వంటి కీలక ప్రక్రియలకు పూర్తిగా మినహాయింపు ఇచ్చారు. ఈ మార్పులతో అర్హత లేని 'బోలే బాబా', 'వైష్ణవి డైరీ' వంటి షెల్ కంపెనీలకు నెయ్యి సరఫరా చేసే అవకాశం కల్పించారని సీఎం పేర్కొన్నారు.

**జంతువుల కొవ్వు, డిటర్జెంట్లతో కల్తీ :** సరఫరా చేసిన నెయ్యి అసలు నెయ్యే కాదని, అది రసాయనాల మిశ్రమమని సిట్ నివేదికలోని అంశాలను చంద్రబాబు ఉటంకించారు. నెయ్యి తయారీకి రిఫైన్డ్ పామాయిల్, పామ్ కెర్నల్ ఆయిల్‌ను బేస్‌గా వాడారని తెలిపారు. రంగు కోసం 'బీటా కెరాటిన్', వాసన కోసం 'ఎసిటిక్ యాసిడ్ ఈస్టర్', నురుగు కోసం డిటర్జెంట్లలో వాడే 'లబ్సా యాసిడ్' వంటి ప్రమాదకర రసాయనాలు వాడినట్లు వెల్లడించారు. అంతేకాకుండా, 2024 జూలైలో వచ్చిన ఎన్డీబీ నివేదిక ప్రకారం నెయ్యిలో జంతువుల కొవ్వు (బీఫ్ టాలో) అవశేషాలు ఉన్నట్లు తేలిందని, ఇది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు.

**అధికారుల లంచాలు, నివేదికల తొక్కివేత :** ఈ మొత్తం వ్యవహారంలో భారీగా లంచాలు చేతులు మారాయని చంద్రబాబు ఆరోపించారు. అప్పటి టీటీడీ ఛైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్న బ్యాంకు ఖాతాలో రూ.4.69 కోట్ల లంచం డబ్బును సిట్ గుర్తించిందని తెలిపారు. కిలో నెయ్యికి రూ.25 చొప్పున చిన్నపన్న కమీషన్ డిమాండ్ చేశారని ఆరోపించారు. ప్లాంట్ తనిఖీలకు వెళ్లిన అధికారులకు ఖరీదైన ఫోన్లు, బంగారం, వెండి నాణేలు లంచంగా ఇచ్చి అనుకూల నివేదికలు తెచ్చుకున్నారని అన్నారు. 2022లోనే సీఎఫ్టీఆర్ఐ ఇచ్చిన నివేదికలో నెయ్యి కల్తీ అని (బీటా సిటోస్ట్రాల్ పాజిటివ్) స్పష్టంగా ఉన్నా, అప్పటి టీటీడీ బోర్డు ఆ నివేదికను తొక్కిపెట్టిందని చంద్రబాబు ఆరోపించారు. బ్లాక్‌లిస్ట్‌లో పెట్టినప్పటికీ 'బోలే బాబా' సంస్థ 'వైష్ణవి', 'మాల్గంగ' వంటి షెల్ కంపెనీల ద్వారా కల్తీ నెయ్యి సరఫరాను కొనసాగించిందని వివరించారు. సిట్ దర్యాప్తులో భాగంగా నకిలీ ల్యాబ్ రిపోర్టులు, ఫేక్ ఇన్వాయిస్‌లు, లంచాల వివరాలున్న డైరీలు, రసాయనాల డ్రమ్ములు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఈ కేసులో నేరపూరిత కుట్ర (120బి), ఆహార కల్తీ (272, 273), మోసం (420), మత మనోభావాలను దెబ్బతీయడం (295ఖ), అవినీతి నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేసినట్లు చంద్రబాబు సభకు వివరించారు.

## బొత్స వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం

**మొదటిపేజీ తరువాయి –**

మారిందని ఆయన ఎద్దేవా చేశారు. మంగళవారం నాడు శాసనమండలిలో శాంతిభద్రతల అంశంపై జరిగిన స్వల్పకాలిక చర్చ వాడివేడిగా సాగింది. ఈ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వ హయాంలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. చిలకలూరిపేటలో జరిగిన ప్రధాని సభను సరిగా నిర్వహించలేకపోయారని, భద్రతా వైఫల్యం కారణంగానే అప్పటి ఎస్పీపై బదిలీ వేటు పడిందని గుర్తుచేశారు. సోము వీర్రాజు వ్యాఖ్యలపై వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ తీవ్ర అభ్యంతరం తెలిపారు. సోము వీర్రాజు ఎవరో ఒకరిని మెప్పించడానికి, భజన చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపిం చారు. కూటమి పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయని విమర్శిస్తూ చర్చలో ప్రధాని ప్రస్తావన తీసుకురావడాన్ని నిరసిస్తూ వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించి వెళ్లిపోయారు. దీనిపై హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. వైసీపీ సభ్యులు అబద్ధాలు చెప్పి వాకౌట్ చేస్తారని విమర్శించారు. అనంతరం మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ బొత్స తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. "బొత్స వ్యాఖ్యలు అత్యంత అభ్యంతరకరం. మేం ఇక్కడికి సభ్యులను మెప్పించడానికి రాలేదు. ఆ రోజు ప్రధాని సభలో మేమంతా ఉన్నాం. ఎంత ఇబ్బంది పడ్డామో మాకు తెలుసు. కనీస భద్రత కల్పించలేదు, బ్యారికేడ్లు విరిగిపో యాయి. ప్రధాని మాట్లాడుతుండగా మైక్ కూడా కట్ అయింది. ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం నోటీసు ఇచ్చి అధికారులను సస్పెండ్ చేసిన విషయం బొత్స తెలుసుకోవాలి" అని లోకేశ్ అన్నారు. "శాంతిభద్రతలపై చర్చ జరుగుతుంటే వాకౌట్ ఎందుకు? వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత మాపై, వినాల్సిన బాధ్యత వారిపై లేదా? మధ్యాహ్నం రెండు కాగానే వారికి ఆకలేస్తుంది, వాకౌట్ అని బయటకు వెళతారు. సోము వీర్రాజుపై బొత్స వ్యక్తిగత దాడికి దిగారు. ఇది ఏమాత్రం సరికాదు. ఆయన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలి" అని లోకేశ్ మండలి ఛైర్మన్‌ను కోరారు. దీంతో సభలో కొంతసేపు గందరగోళ వాతావరణం నెలకొంది.

## గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని నేనెప్పుడూ చెప్పలేదు

**మొదటిపేజీ తరువాయి –**

తనకు పూర్తి వివరాలు తెలిశాయన్నారు.

**పాల చుక్క లేకుండా రసాయనాలతో నెయ్యి**

సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నివేదికలోని అంశాలను పవన్ కల్యాణ్ సభలో వివరించారు. లడ్డూల కోసం వినియోగించిన 68 లక్షల కిలోల నెయ్యిలో పాల చుక్క కూడా లేదని, పామాయిల్, ప్రమాదకర రసాయనాలతో దాన్ని తయారు చేశారని సిట్ తేల్చి చెప్పిందన్నారు. ఈ కేసులో 36 మందిని నిందితులుగా చేర్చారని, ఇది శ్రీవారి ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు ప్రణాళిక ప్రకారం జరిగిన కుట్రగా సిట్ అభివర్ణించిందని తెలిపారు. 2019–24 మధ్య కాలంలో విక్రయించిన 48 కోట్ల లడ్డూలలో సుమారు 20 కోట్ల లడ్డూలు ఈ నకిలీ నెయ్యితోనే తయారయ్యాయని టీటీడీ రికార్డులు చెబుతున్నాయని, తద్వారా 11 కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి పంపిన లక్ష లడ్డూలు కూడా ఈ కల్తీ నెయ్యితో చేసినవేనని ఆయన పేర్కొన్నారు.

**టెండర్ నిబంధనల మార్పుతోనే కుట్ర**

గత ప్రభుత్వ హయాంలో తమకు నచ్చిన సంస్థలకు నెయ్యి సరఫరా కాంట్రాక్టులు కట్టబెట్టేందుకే ప్రణాళిక ప్రకారం టెండర్ నిబంధనలను నీరుగార్చారని పవన్ ఆరోపించారు. నెయ్యి సరఫరా చేసే సంస్థకు ఉండాల్సిన కనీస వార్షిక టర్నోవర్‌ను రూ.250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు తగ్గించారని, రోజుకు 4 లక్షల లీటర్ల పాలు సేకరించాలన్న నిబంధనను తొలగించారని, మూడేళ్ల అనుభవాన్ని ఏడాదికి కుదించారని వివరించారు. ఈ మార్పుల తర్వాత కాంట్రాక్టు దక్కించుకున్న 'బోలే బాబా', 'వైష్ణవి డైరీస్' వంటి సంస్థలకు కనీస అర్హతలు కూడా లేవని సిట్ చార్జిషీట్‌లో పేర్కొన్నట్లు తెలిపారు.

**ఇది హిందూ ధర్మంపై దాడి**

ఈ వ్యవహారంపై తాను స్పందించకపోవడం పట్ల పశ్చాత్తాపంతోనే దీక్ష చేశానని పవన్ గుర్తుచేసుకున్నారు. ఇది కేవలం కల్తీ వ్యవహారం కాదని, హిందూ ధర్మంపై జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. "ఇదే ఘటన ఏ ఇతర మతానికి జరిగినా దేశం, ప్రపంచం గగ్గోలు పెట్టేవి. హిందువులు కులాల పేరుతో విడిపోయి ఉండటం వల్లే మన ధర్మంపై దాడులు జరుగుతున్నప్పుడు తీవ్రత ఉండటం లేదు. ఇతర మతాల వారి ఐక్యతను చూసి మనం నేర్చుకోవాలి," అని అన్నారు. తప్పు చేసిన వారిని వెనకేసుకొస్తున్న వారు తిరుమల వెళ్లి ఆ స్వామి కళ్లలోకి ఎలా చూడగలరని ప్రశ్నించారు. శ్రీకృష్ణదేవరాయులు తన ఆముక్త మాల్యదలో చెప్పిన పద్యాన్ని ఉటంకిస్తూ, దేవుడి సొమ్ముపై ఆశ ఉన్నవారికి ఆలయ అధికారం ఇవ్వరాదని, అలా ఇస్తే రాజ్యమే నాశనమవుతుందని ఆ పద్యం చెబుతోందని, గత ప్రభుత్వంలో సరిగ్గా అదే జరిగిందని పవన్ విమర్శించారు. ఈ పాపానికి పాల్పడిన దోషులు ఎవరైనా వారికి శిక్ష పడాల్సిందేనని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు పార్టీలకు అతీతంగా అందరూ ఏకకంఠంతో ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు.

## అమెరికా అతిపెద్ద యుద్ధనౌకలో వింత కష్టాలు

**మొదటిపేజీ తరువాయి –** మధ్యప్రాచ్యంలో ఇరాన్‌తో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరిన వేళ, అమెరికా తన సైనిక శక్తిని పెద్ద ఎత్తున మోహరిస్తోంది. అయితే, ఈ కీలక సమయంలో ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత ఖరీదైన విమాన వాహక నౌక యూఎస్ఎస్ జెరాల్డ్ ఆర్ ఫోర్డ్ ఊహించని సమస్యలతో సతమతమవుతోంది. యుద్ధ సన్నాహాల కంటే ఎక్కువగా.. నౌకలోని మరుగుదొడ్ల వ్యవస్థ విఫలమవడం సుమారు 5,000 మంది సిబ్బందికి నరకం చూపిస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో, మధ్యప్రాచ్యంలో సైనిక శక్తిని ప్రదర్శించేందుకు ఈ నౌకను రంగంలోకి దించారు. గత ఏడాది జూన్‌లో సముద్రంలోకి వచ్చిన ఈ నౌక మోహరింపును ఇప్పటికే రెండుసార్లు పొడిగించారు. దీంతో సిబ్బంది దాదాపు 8 నెలలుగా సముద్రంలోనే విధులు నిర్వర్తిస్తున్నారు. సాధారణంగా శాంతికాలంలో ఆరు నెలలకు మించి డెప్లాయ్‌మెంట్ (మోహరింపు) ఉండదు. ఇది మరో 11 నెలల వరకు కొనసాగితే, అమెరికా నేవీ చరిత్రలోనే అత్యంత సుదీర్ఘమైన నిరంతర డెప్లాయ్‌మెంట్‌గా రికార్డు సృష్టిస్తుందని రిటైర్డ్ రియర్ అడ్మిరల్ మార్క్ మాంట్‌గోమరీ వాల్ స్ట్రీట్ జర్నల్‌కు తెలిపారు. సుమారు 13 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.1.1 లక్షల కోట్లు) భారీ వ్యయంతో నిర్మించిన ఈ నౌకలో ఏర్పాటు చేసిన వాక్యూమ్ ఆధారిత ప్లంబింగ్ వ్యవస్థే ప్రధాన సమస్యగా మారింది. ఇందులో దాదాపు 650 టాయిలెట్లు ఉన్నాయి. ఏదైనా ఒక టాయిలెట్‌లో సమస్య వస్తే, ఆ సెక్షన్‌లోని అన్ని టాయిలెట్లు పనిచేయకుండా పోతున్నాయి. టీ-షర్టులు, తాళ్లు వంటి వస్తువులు పైపుల్లో ఇరుక్కుపోవడం, కొన్నిసార్లు టాయిలెట్ విడిభాగాలు ఊడిపోవడం వంటి కారణాలతో ఈ వ్యవస్థ తరచూ మొరాయిస్తోంది. జనవరిలో ఎన్‌పీఆర్ రిపోర్ట్ ప్రకారం, ఈ సమస్యలు మరింత తీవ్రమయ్యాయని తెలుస్తోంది. ఈ సాంకేతిక సమస్యల పరిష్కారానికి నావికా సిబ్బంది రేయింబవళ్లు శ్రమిస్తున్నారు. లీక్‌లను అరికట్టేందుకు కొందరు సిబ్బంది రోజుకు 19 గంటల వరకు పనిచేస్తున్నట్లు సమాచారం. డెప్లాయ్‌మెంట్ గడువును పదేపదే పొడిగించడంతో సిబ్బంది శారీరకంగా, మానసికంగా తీవ్ర అలసటకు గురవుతున్నారు. నెలల తరబడి కుటుంబాలకు దూరంగా ఉండటం వారిని మరింత కుంగదీస్తోంది. నౌక కదలికలను రహస్యంగా ఉంచే 'ఘోస్ట్ మోడ్' కారణంగా బయటి ప్రపంచంతో సంప్రదింపులు కూడా పరిమితమ య్యాయి. ఈ ఒత్తిడితో విసిగిపోయిన కొందరు నావికులు, ఈ డ్యూటీ ముగిసిన వెంటనే నేవీని విడిచిపెట్టాలని భావిస్తున్నట్లు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో యూఎస్ఎస్ అబ్రహం లింకన్‌తో పాటు జెరాల్డ్ ఫోర్డ్ కూడా చేరడంతో రెండు విమాన వాహక నౌకలు మోహరించినట్లు అయింది. ఈ అంతర్గత సమస్యలు సిబ్బంది నైతిక స్థైర్యంపై ప్రభావం చూపుతున్నప్పటికీ, నౌక యుద్ధ సామర్థ్యంపై ఎలాంటి ప్రభావం లేదని అధికారులు చెబుతున్నారు.

## రిజర్వేషన్ల అంశం తేలాకే ముందుకు!

**మొదటిపేజీ తరువాయి –** బీసీ రిజర్వేషన్ల అంశంపై అసెంబ్లీ తీర్మానాన్ని, బిల్లును కేంద్రానికి పంపింది. దీనిపై కేంద్రం ఏం నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలని. అప్పటి వరకు జిల్లా, మండల పరిషత్ ఎన్నికలు నిర్వహించకుండా వేచి చూద్దామని సీఎం రేవంత్ ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై రాష్ట్ర మంత్రులు, ఇతర నాయకులు సీఎం మాటలకు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. తెలంగాణలోని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పరిషత్ ఎన్నికల్లోనూ అదే జోరు, ఉత్సాహాన్ని కొనసాగించేలా మంత్రులంతా ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించినట్లు సమాచారం.

**సంక్షేమ కార్యక్రమాలపై నివేదిక :** రాష్ట్ర ప్రభుత్వం వచ్చే నెల 3 నుంచి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం (జూన్ 2) వరకు ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని చర్చించినట్లు తెలిసింది. ప్రతి ప్రభుత్వ శాఖలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై నివేదిక తయారు చేయాలని సూచించినట్లు తెలిసింది. ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా ఈ కార్యక్రమాలు రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించినట్లు పార్టీ వర్గాల సమాచారం.

**మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు :** సీఎస్ రామకృష్ణారావు దీనిపై వివరాలను మంత్రివర్గానికి ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ నివేదికలను పరిశీలించి ఎలాంటి కార్యక్రమాలను ఏ రకంగా చేపట్టాలో అధ్యయనం చేయాలని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలతో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. రానున్న మంత్రివర్గ సమావేశానికి ఈ ఉపసంఘం నివేదికను తయారు చేసి ఇవ్వాలని సూచించనట్లు తెలిసింది.

**కేంద్రం సమాధానానికి ఎదురుచూపు :** తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి బిల్లులు ఆమోదం పొందినప్పటికీ ఈ బిల్లు చట్టరూపం దాల్చేందుకు రాష్ట్రపతికి చేరింది. బీసీలకు విద్య, ఉద్యోగ, ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనేదే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశం. అయితే దీనికి రాష్ట్రపతి ఇంకా ఆమోదముద్ర వేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేసేందుకు ప్రయత్నించినా హైకోర్టు స్టే ఇచ్చింది. దీంతో ఈ ప్రక్రియ మరింత కష్టంగా మారింది.

**మున్సిపల్ ఎన్నికల తరహాలోనే పరిషత్ ఎన్నికలు :** ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస పార్టీ సత్తా చాటింది. 84 సీట్లను కాంగ్రెస్ కైవసం చేసుకోగా, బీఆర్ఎస్ 17 స్థానాలతో సరిపెట్టు కుంది. అయితే బీజేపీ కేవలం ఒకే స్థానంలో విజయం సాధించింది. మరో మూడు చోట్ల స్వతంత్ర అభ్య ర్థులు ఛైర్మన్లుగా ఎన్నికయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలకు ఫిబ్రవరి 11న ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల ఫలితాలు వచ్చే సమయానికి 90 స్థానాల్లో వివిధ పార్టీలు స్పష్టమైన మెజారి టీ కనబరచగా, 36 స్థానాల్లో హంగ్ పరిస్థితి నెలకొంది. వివిధ పార్టీల మధ్య పొత్తులు ఏర్పడంతో, స్వత ంత్ర అభ్యర్థుల మద్దతు వల్ల చాలా చోట్ల ఛైర్ పర్సన్లు ఎన్నికయ్యారు. ఈ రకంగా మున్సిపాలిటీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్ జిల్లా పరిషత్ ఎన్నికల్లోనూ తన బలాన్ని నిరూపించేందుకు అడుగులు వేస్తోంది.

## ఆ వెయ్యి కోట్లు ఎక్కడ్నించి తెచ్చావు



**మొదటిపేజీ తరువాయి –** సమర్పించుకుంటున్న వేల కోట్ల రూపాయల గురించే చర్చ జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు. రెండేళ్ల కాలంలోనే ఢిల్లీకి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి వద్ద వెయ్యి కోట్లు సిద్ధంగా ఉన్నాయంటే, రాష్ట్ర ప్రజల సొమ్మును ఇంకెన్ని వేల కోట్లు మింగేశారో అర్థం చేసుకోవాలని అన్నారు. "ఆ వెయ్యి కోట్లు నీ అయ్యా సొమ్మా? లేక నీ అబ్బ సొమ్మా? ఎక్కడి నుంచి తెచ్చావు?" అని ముఖ్యమంత్రిని ఉద్దేశించి కేటీఆర్ ఘాటుగా ప్రశ్నించారు. ప్రజల కష్టార్జితాన్ని దోచుకుని గాంధీ కుటుంబానికి కప్పం కడతారా అంటూ మండిపడ్డారు. రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అగాధంలోకి నెట్టిందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ హయాంలో డిసెంబర్‌లోనే రైతుల ఖాతాల్లో చేరే రైతుబంధు నిధులు, మార్చి నెల వచ్చినా ఇప్పటికీ అందించలేకపోయారని ఎద్దేవా చేశారు. రైతుబంధు ఇచ్చే తెలివి, రుణమాఫీ చేసే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి లేవని దుయ్యబట్టారు. కనీసం రైతులు పండించిన జొన్న, పత్తి పంటలను కూడా కొనుగోలు చేయలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయిన చరిత్ర రేవంత్ రెడ్డిదని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి ఇంత బాహాటంగా అవినీతికి పాల్పడుతుంటే ఈడీ, సీబీఐ, ఐటీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు ఏం చేస్తున్నాయని ఆయన నిలదీశారు.

# 300కి పైగా మూతబడిన వస్త్ర పరిశ్రమలు

**వడపళని:** రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా 300కి పైగా వస్త్ర మిల్లులు మూతపడ్డాయి. 2021 - 22, 2023 - 24 మధ్య కాలంలో రాష్ట్రంలోని వస్త్ర మిల్లులు పని చేయడంలేదని వార్షిక పరిశ్రమల సర్వేలో తేలింది.

**2,121 పని చేస్తున్నాయి**

ఇటీవల కేంద్ర వస్త్ర మంత్రిత్వ శాఖ విడుదల చేసిన డేటాలో 2021లో తమిళనాడులో 2,773 వస్త్ర మిల్లులుండగా.. అందులో 2,121 మాత్రమే పనికి నోచుకున్నాయి. 2023 - 24లో ఈ సంఖ్య 2,455కి తగ్గింది. 1,672 మిల్లులు పని చేయడం లేదు. గత రెండేళ్లలో మరో 300 మిల్లులు మూసి వేసినట్లు వస్త్ర సంఘం ప్రతినిధి ఒకరు తెలిపారు.

**చిన్న తరహా పరిశ్రమలే**

పలు పరిశ్రమలకు చెందిన ప్రతినిధులేమంటున్నారంటే.. గత రెండేళ్లలో సుమారు రెండు లక్షల పవర్‌లూమ్‌లు తమ కార్యాకలపాలకు మంగళం పాడాయి. రాష్ట్రంలో వస్త్ర పరిశ్రమలను పలు కారణాలు దెబ్బ తీశాయంటున్నారు. అనేక వస్త్ర పరిశ్రమలు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) కింద



నడుస్తున్నాయి. ముడి సరకు, బ్యాంకు వడ్డీ రేట్లు, విద్యుత్‌కు అయ్యే ఖర్చు వంటి సమస్యలతో పరిశ్రమలు సమస్యలను ఎదుర్కొంటు న్నాయి. ఈ క్రమంలోనే చిన్న తరహా వస్త్ర మిల్లులు మూతపడ్డాయని 'సౌత్ ఇండియా స్పిన్నింగ్ మిల్స్ అసోసియేషన్'కార్యదర్శి జగదీశ్ చంద్ర అన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తమిళనాడులో వస్త్ర పరిశ్రమకు పోటీతత్వాన్ని ఎదుర్కోవడం కష్టతరంగా మారింది. ఉదాహరణకు రాష్ట్రంలో మిల్లులకు విద్యుత్‌కు అయ్యే ఖర్చు యూనిట్‌కు రూ. 9.25గా ఉంది. ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే రూపాయి ఎక్కువగా ఉంది. రాష్ట్రంలో అత్యంత సరళమైన పునరుత్పాదక ఇంధన విధానాన్ని కలిగి ఉండటంతో పవన, సౌరశక్తిలో పెట్టుబడులుంచిన వస్త్ర యూనిట్లు మనుగడలో కనిపిస్తున్నాయి. విద్యుత్‌కు అయ్యే బిల్లుల్లో వార్షిక పెరుగుదల ఆగితే బాగుంటుందని ఓ ప్రతినిధి ఒకరన్నారు.

**ముడి పదార్థాలు**

వస్త్ర మిల్లులు ముడి పదార్థాల విషయంలో భారీ నష్టాన్ని చవి చూస్తున్నాయి. పత్తి అయినా, పాలియెస్టర్ లేదా విస్కోస్ కావాలన్నా పరిశ్రమలు ఉత్తరాది రాష్ట్రాల నుంచి కొనుగోలు చేస్తున్నాయి. అక్కడి నుంచి ఇక్కడికి అయ్యే రవాణా ఖర్చులను భరిస్తున్నాయి. పత్తిపై దిగుమతి సుంకం, నాణ్యత నియంత్రణతో ఆర్డర్లు ఉపసంహరించుకోవడం వల్ల పరిశ్రమలపై ప్రభావాన్ని చూపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్ విధానాన్ని తీసుకువచ్చినప్పటికీ, రాయితీలపై పరిమితులను తొలగించాలని పరిశ్రమల ప్రతినిధులు కోరుతున్నారు.

# శ్రీలంక తమిళుల కోసం మా గళం ధ్వనిస్తూనే ఉంటుంది

## ముఖ్యమంత్రి స్టాలిన్



శ్రీలంక తమిళులతో ముచ్చటిస్తున్న స్టాలిన్

**చెన్నై :** శ్రీలంక తమిళులకు భారత పౌరసత్వం కల్పించేవరకు వారి కోసం తమ గళం ధ్వనిస్తూనే ఉంటుందని ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. కన్నియాకుమరి జిల్లా పెరుమాళ్‌పురంలోని శ్రీలంక తమిళుల పునరావాస శిబిరంలో కొత్తగా నిర్మించిన 90 ఇళ్లను మంగళవారం ముఖ్యమంత్రి ప్రారంభించిన సందర్భంగా తన 'ఎక్స్'లో.. శ్రీలంక తమిళ బంధాల కోసం శాశ్వత నివాసాలను అందించామని, శాశ్వత పౌరహక్కు కల్పించడానికి పోరాడుదామని పిలుపునిచ్చారు. శ్రీలంక తమిళులకు నివాసాలు, వారి పిల్లల ఉన్నత విద్యాభ్యాసానికి 3 విద్యా సంవత్సరాల్లో 5,771 మంది విద్యార్థులకు రూ.11.07 కోట్ల ఉపకార వేతనాలు, స్వయం సహాయక బృందాలకు ఆర్థిక సాయం, నైపుణ్యాభివృద్ధి శిక్షణ వంటివి అందించి వారి జీవనాధారాన్ని ద్రావిడ మోడల్ ప్రభుత్వం పరిరక్షిస్తోందని తెలిపారు. దీర్ఘకాలంగా భారతదేశంలో నివసిస్తున్న శ్రీలంక తమిళులకు న్యాయంగా లభించాల్సిన పౌరసత్వాన్ని భారత ప్రభుత్వం త్వరగా అందిస్తుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. అప్పటివరకు వారి కోసం తమ గళం ధ్వనిస్తూనే ఉంటుందన్నారు.

**90 గృహాలు ప్రారంభం**

ప్యారిస్: కన్నియాకుమరి జిల్లా పెరుమాళ్‌పురంలోని శ్రీలంక తమిళుల పునరావస కేంద్రంలో రూ.7.85 కోట్ల వ్యయంతో అన్ని మౌలిక సదుపాయాలతో నిర్మించిన 90 గృహాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సభాపతి అప్పావు, మంత్రి మనో తంగరాజ్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా కన్నియాకుమరి పాత బస్టాండు రౌండ్ ఠాణా వద్ద నిర్మించిన తిరువళ్లువర్ విగ్రహం సిల్వర్ జూబ్లి ఆర్చ్‌ను ప్రారంభించారు.

# కూటమి ప్రభుత్వంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి అత్యంత ప్రాధాన్యత

## వైసీపీ ప్రభుత్వంలో ఫుడ్ ప్రాసెసింగ్ కాదు కరెప్షన్ ప్రాసెసింగ్‌గా చేశారు

## అసెంబ్లీలో సభ్యుల ప్రశ్నలకు సమాధానమిచ్చిన పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్

**కర్నూలు :** కూటమి ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. అసెంబ్లీలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని కరెప్షన్ ప్రాసెసింగ్‌గా మార్చేసిందన్నారు. అప్పట్లో తీసుకువచ్చిన ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ప్రారంభం అవ్వలేదన్నారు. పులివెందులలో రూ.3.9 కోట్లతో అరటి ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుచేసినప్పటికీ ప్రారంభం అవ్వలేదన్నారు. దీనిని ఏం చేయాలన్న దానిపై పరిశీలిస్తున్నామన్నారు. కోట్ల రూపాయలు వృథా అవ్వకుండా తగిన విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. 2024-29 ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ ఎంతో బాగుందని మంత్రి చెప్పారు. క్యాపిటల్ సబ్సీడీ, పవర్ కాస్ట్ రీయింబర్స్‌మెంట్, స్కిల్ అప్‌గ్రేడేషన్ సబ్సిడీ, స్టాంప్ డ్యూటీ రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని జిల్లాల వారీగా ఎలాంటి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు



పెడితే బాగుంటుందన్న దానిపై వర్క్‌వుట్ చేస్తున్నట్లు చెప్పారు. విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ కింద 200 ఎకరాల్లో 2 మల్టీ ప్రొడక్ట్స్ ఫుడ్ పార్కులు రాబోతున్నాయన్నారు. ఈ ప్రాంతంలో కొబ్బరి ఆధారిత పరిశ్రమలు స్థాపించేందుకు ప్రోత్సహిస్తామన్నారు.

# బీసీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

## అఖిలభారత బీసీ రిజర్వేషన్ల పోరాట సమితి

**కర్నూల్ :** కర్నూల్ నగరం బిర్లా కాంపౌండ్ నందుగల సాయి వసంత కాంప్లెక్స్ లో అఖిల భారత బీసీ రిజర్వేషన్లు పోరాట సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, కేపీ అభిరామ్ జాతీయ అధ్యక్షులు, భత్తుల లక్ష్మీకాంతయ్య జాతీయ ప్రధాన కార్యదర్శి, చంద్రకళా భాయ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, దాసరి చంద్రశేఖర్ యాదవ్ కర్నూలు జిల్లా అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేపీ అభిరామ్, చంద్రకళ బాయి మాట్లాడుతూ బీసీల ఆత్మగౌరవం కోసం అనేక పోరాటాలు ఎన్ని చేసిన అనుకున్నంత ఫలితం దక్కలేదు. జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి. మనం సమాజంలో సగం కానీ, సంక్షేమంలో మాత్రం శూన్యం. బీసీలకు కేటాయించిన బడ్జెట్లో ప్రభుత్వానికి ఇష్టం లేక పడవేసిన బిక్షగా అనిపిస్తున్నది. బీసీలను రాజకీయంగా




అనగదొక్కాలన్న దృక్పథంతో పనిచేస్తున్న అగ్రవర్ణ రాజకీయ పార్టీలు బీసీల పట్ల శత్రువైకరిని నేటికీ కొనసాగిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితులు మారాలని గతంలో అనేక దశాబ్దాలుగా చేస్తున్న ప్రయత్నాలకు, పోరాటాలకు మద్దతు ఇవ్వని రాజకీయ పార్టీలకు ఓటు వేయకుండా బీసీలను చైతన్య పరచాలి. కావున మన న్యాయమైన కోర్కెల సాధన కోసం నిరంతర ప్రయత్నాలు, పోరాటాలు చేపట్టక తప్పదు. మా న్యాయమైన డిమాండ్లు బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ కీలక పదవులలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించి అమలు చేయాలి. కేంద్ర ప్రభుత్వంలో బీసీల కోసం ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖను తక్షణమే ఏర్పాటు చేయాలి. బిసి కులాల ప్రతి కార్పొరేషన్ కు 500 కోట్ల బడ్జెట్ ను కేటాయించాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆధ్వర్యంలో ఉన్న విద్య ఉద్యోగ అవకాశాలు ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలి. బీసీలకు న్యాయశాఖలోని ఉన్నత పదవులలో 50% రిజర్వేషన్లు కల్పించాలి. బీసీ మహిళల కోసం చట్టసభలలో ప్రత్యేకంగా 25% రిజర్వేషన్ కల్పించాలి. బీసీల ఆస్తుల పరిరక్షణ కోసం ప్రతి జిల్లాలో ఒక ప్రత్యేక న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయాలన్నారు. మా న్యాయమైన డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నెరవేర్చాలి. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 26 నుండి జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభం

## ప్రతి ఒక్క జనసేన కార్యకర్త సద్వినియోగం చేసుకోవాలి

**కర్నూల్ :** జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు ప్రక్రియ ఫిబ్రవరి 26వ తేదీ నుండి ప్రారంభం కానుందని కర్నూలు పార్లమెంట్ ఉద్యమి సభ్యత్వ పర్యవేక్షకులు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ చిలకం మధుసూదన్ రెడ్డి గారు జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ శ్రీ చింత సురేష్ బాబు గారు మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గానికి 70 నుండి 100 మంది సాధిక్ లను ఎంపిక చేసామని వారు ప్రతి ఒక్క కార్యకర్తని జనసేన ఉద్యమి సభ్యత్వం చేస్తారని ప్రతి ఒక్క జనసేన కార్యకర్త సద్వినియోగం




చేసుకోవాలని ఈ ప్రక్రియ ఫిబ్రవరి 26 నుండి మార్చి 10వ తేదీ వరకు కొనసాగనుంది అని అన్నారు. జనసేన ఉద్యమ సభ్యత్వం పొందిన కార్యకర్తకు ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదం జరుగుతే 50వేల రూపాయల వరకు హాస్పిటల్ ఖర్చు మరియు ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల వరకు బీమా వర్తిస్తుందని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో వందల మంది జనసైనికులు ప్రమాదవశాత్తు మరణించారని వారికి 5 లక్షల రూపాయల చెక్కు రూపంలో పవన్ కళ్యాణ్ గారు అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జులు, సమన్వయకర్తలు షేక్ హర్షద్, అకెపోగు రాంబాబు, జవాజి రేఖ, మల్లప్ప, లక్ష్మన్న, సిజి రాజశేఖర్, ప్రభుత్వంలో వివిధ హోదాలో ఉన్న డైరెక్టర్లు పి.బి.వి సుబ్బయ్య, ఉదయ్ కుమార్, జనసేన ఐటి కోఆర్డినేటర్ లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలపై ఆరా తీసిన విద్యుత్ శాఖ అధికారులు









**కర్నూలు :** అప్పపీడీసీల్ , తిరుపతి వారు కర్నూలు జిల్లాలోని జన బాటలో భాగంగా దేవనకొండ మండలం వెలమకూరు గ్రామంలో విద్యుత్ సరఫరా గురించి అలానే దేవనకొండ మరియు తెర్నేకల్ గ్రామంలోని పీఎం కుసుం స్కీం పనుల గురించి అధికారులను గుత్తేదారులకు పనులు మొదలు పెట్టి నిర్నీత గడువు లోపల పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసినారు. ఎమ్మిగనూర్ టౌన్ నందు విద్యుత్ సరఫరా గురించి మరియు పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ గురించి ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేయడం జరిగినది మరియు ఎస్సీ ఎస్టీ గృహ విద్యుత్ వినియోగదారులకు పీఎం సూర్య ఘర్ స్కీం అమర్చినటువంటి సోలార్ ప్యానల్ లను పరిశీలించి వాటి పనుల పురోగతిని వేగవంతం చేయవలెనని విద్యుత్ అధికారులను ఆదేశాలు జారీ చేసినారు. పై ఆదేశాలు అనుసరించి కర్నూలు జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ.ఆర్.ప్రదీప్ కుమార్ గారు తేది:24.02.2026 న జిల్లా పరిధిలోని విద్యుత్ శాఖ అధికారులతో కర్నూలు జిల్లా విద్యుత్ భవన్ నందు పీఎం కుసుం స్కీం గురించి గుత్తేదారుకి పనుల ప్రారంబించమని ఆదేశాలు జారిచేసినారు. అదేవిధముగా పీఎం సూర్య ఘర్ స్కీం క్రింద ధరఖాస్తు చేసుకున్న గృహ విద్యుత్ వినియోగదారులకు సోలార్ ప్యానల్ బిగించి పనులు పూర్తి చేసి పోర్టల్ నందు నమోదు చేయవలనని తెలియజేసినారు మరియు ఎక్కువ మంది విద్యుత్ వినియోగదారులకు సోలార్ విద్యుత్ అందుబాటులో ఉండే విధముగా పనులను పూర్తి చెయమని అధికారులకు ఆదేశాలను జారిచేసినారు. అలానే వినియోగదారులకు పీఎం సుర్యఘర్ స్కీం కింద సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసి వారి విద్యుత్ బిల్లును తగ్గించుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించి వారిని బలోపేతం చేయవలెనని అధికారులకు ఆదేశించినారు. అదేవిధముగా 100% విద్యుత్ రెవెన్యూ కలెక్షన్ చేయమని అధికారులకు ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్, శ్రీ.టి.శేషాద్రి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కర్నూల్ టౌన్, శ్రీ.డిఎన్ విజయరాజు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎమ్మిగనూరు & ఆదోని మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# డా.బాబూ జగ్జీవన్ రామ్ కాలనీ ఆర్చి నిర్మాణానికి చర్యలు



**ఎమ్మిగనూరు :** ఎమ్మిగనూరు పట్టణం, కలుగొట్ల రోడ్, న్యూ యస్సీ కాలనీకి దళితుల ఆశాజ్యోతి, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ కాలనీ పేరుతో గతంలో మున్సిపల్ కౌన్సిల్ ఆమోదించిన మేరకు ముఖ ద్వారం (ఆర్చి) నిర్మాణం చేపట్టుటకు మున్సిపల్ అధికారులను ఆదేశించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కి ఈ నెల 6న కలుగొట్ల గ్రామానికి వచ్చిన సందర్భంగా ఎమ్మిగనూరు టిడిపి నాయకుడు కదిరికోట ఆదెన్న ఎజవీ నందు విన్నవించడం జరిగింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ వారు స్పందించి తగు చర్యలు నిమిత్తం ముఖ ద్వార నిర్మాణానికి రూ. 5,50,000/- అంచనాలు వేసి కౌన్సిల్ ఆమోదం ద్వారా పనులు చేపడతామని హామీ ఇస్తూ... కదిరికోట ఆదెన్న కు మంగళవారం ఎండార్స్ మెంట్ ద్వారా తెలియజేశారు. ఈ మేరకు ఆ కాపీని టిడిపి నాయకుడికి అందజేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పాత హరిజనవాడ, న్యూ ఎస్సీ కాలనీ, ఎరుకల వీధి, పై మాలగేరి ప్రాంతాలకు మహనీయులు పేర్లను పెట్టేలా చర్యలు తీసుకున్నందుకు కమిషనర్ కు కదిరికోట ఆదెన్న కృతజ్ఞతలు తెలిపారు.

**డా.బి.ఆర్.అంబేద్కర్ భవనం ఏర్పాటుకై చర్యలు**

దళితులకు ప్రభుత్వం కేటాయించిన స్థలంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన నిర్మాణానికి రూ.2కోట్లు నిధులు మంజూరు చేయాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు గారికి ఎమ్మిగనూరు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి విన్నవించడంతో.. సంబంధిత కర్నూలు జిల్లా, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, డైరెక్టర్,అమరావతి కు నివేదిక పంపినట్లు కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న తెలిపారు. సీఎం చంద్రబాబుకు సమర్పించిన వినతులు పై పరిష్కార దిశగా సంబంధిత అధికారులు అడుగులు వేయడం పట్ల దళిత,గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పేదల పక్షపాతి కామ్రేడ్ చదువులరా మయ్య 34వ.వర్ధంతి

## ఘనంగా నివాళులర్పించిన.సిపిఐ నాయకులు



**పత్తికొండ :** పత్తికొండ పట్టణంలో సిపిఐ కార్యాలయం నందు మంగళవారం కామ్రేడ్ చదువుల రామయ్య 34వ.వర్ధంతి సిపిఐ పట్టణ కార్యదర్శి ఎన్ రామాంజ నేయులు అ ధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సి పిఐ జిల్లా కార్యదర్శి బిగిడ్డయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా చదువు లరామయ్య చిత్రపటా నికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులర్పించి అ నంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ జిల్లా కార్యదర్శిగా పనిచేసిన కామ్రేడ్ చదువుల రామయ్య వెనుకబడిన కర్నూలు జిల్లా రాజో లిబండ కుడి కాలువ నీరు మళ్లించి హంద్రీనీవా ద్వారా మన ప్రాంత రైతుల కు సాగునీరు త్రాగునీరు అందించాలని పెత్తందారులకు వ్యతిరేకంగా అనేక భూ పోరాటాలు చేసి మొలగవల్లి గ్రామంలో పేద బడుగు బలహీన వర్గాలకు దాదా పు1100ఎకరాలు భూమిని పంచిన చ రిత్ర గల ఆయన నిరంతరం ప్రజా సమ స్యని తన జీవిత లక్ష్యంగా ఏ స్వార్థం లే కుండా నిస్వార్ధ సేవకుడిగా పార్టీను జి ల్లాలో అగ్ర భాగాన నిలబెట్టిన జిల్లా ఉ ద్యమ రథసారధిగా తన తుది శ్వాస వి డిచింతవరకు ఎర్రజెండాలోని పయనం అయ్యారని వారు అన్నారు ఈ కార్యక్ర మంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్,భూపేష్,ఆలూరు మండల కార్యదర్శి రామాంజనేయులు జిల్లా స మితి సభ్యులు తిమ్మయ్య.కారన్న. గిడ్డయ్య గౌడ్ ఏఐటియుసి అధ్యక్ష కార్యద ర్శులు రంగన్న.నెట్టకంటయ్య అంగన్వా డి నాయకురాలు కాంతమ్మ అంగన్వాడి హెల్పర్స్ వర్కర్స్ యూనియన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 25న బీమా బాండ్స్ పంపిణీ



**కర్నూల్ :** గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ లివర్ స్పెషలిస్ట్ సమాజ సేవకులు సీనియర్ వైద్యులు శంకర్ శర్మ జర్నలిస్టులకు రెండు కోట్ల పది లక్షల ప్రమాద బీమాను చేయించారని ఈనెల 25న కలెక్టర్ కార్యాలయం మీడియా రూమ్ దగ్గర ప్రమాద బీమా కోసం జర్నలిస్టులో దరఖాస్తు చేసుకున్న వారు వచ్చి ఒక్కొక్కరూ 10 లక్షల బీమా బాండ్లను తీసుకోవాలని సీనియర్ జర్నలిస్టులు మీసాల రామస్వామి, జాకీర్,శ్రీనివాసులు,సురేష్,పరమేష్, నజీర్లు కోరారు. జర్నలిస్టు లు సమయపాలన లేకుండా విధులు నిర్వహిస్తున్నారని మరణించిన జర్నలిస్టు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షలు ప్రకటించేలా జీవో ఇవ్వాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు.

# విద్యార్థులు భవిష్యత్తును ఉన్నతంగా మలుచుకోవాలి


## బాలలత , ధనిక భారత్ విద్యాసంస్థల డైరెక్టర్



**కర్నూల్ :** కర్నూల్ నగరం సంకల్పాగ్ సోమిశెట్టి విశ్వ గార్డెన్స్ నందు శ్రీలక్ష్మి స్కూల్ కరస్పాండెంట్ దీక్షిత్ ఆధ్వర్యంలో 9,10 తరగతి విద్యార్థులకు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బాలలత మల్లవరపు, మాజీ డిప్యూటీ డైరెక్టర్ మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలలత మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తును ఉన్నతంగా మలుచుకోనెల క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. అంతేకాకుండా నైపుణ్యం, జ్ఞానం, సామర్థ్యం పెంపు పై విద్యార్థులకు తమ విలువైన సందేశమును అందించారు. ఉన్నత లక్ష్యం దిశగా ప్రతి విద్యార్థి అడుగులు వేసి అనుకున్నది సాధించే వరకు నిరంతరం శ్రమించాలని సూచించారు. విద్యార్థులకు 10వ తరగతి తరువాత ఇంటర్మీడియట్ కోర్సులో చేరేవారికి మంచి వాతావరణంలో కూడిన ధనిక భారత్ విద్యాసంస్థలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇవి హైదరాబాదు, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంతాలలో విద్యార్థులకు మంచి విలువలతో కూడిన విద్యానందించడానికి సిద్ధంగా ఉన్నాయి. కావున విద్యార్థులు ధనిక భారత్ విద్యాసంస్థల యందు చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అజయ్ విక్రం, సాంబశివరావు, సలీం, డీజీఎం రామారావు, ఏజీఎం చెన్నకేశవరెడ్డి మరియు విద్యార్థులు పాల్గొన్నారు. పూర్తి వివరాల కొరకు 8919071623 నంబర్ ను సంప్రదించాలన్నారు.

# కూటమి ప్రభుత్వంలో దళితుల పై దాడులు అధికమయ్యాయి

## వెంకటేశ్వర్లు, వైయస్సార్సీపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు




**కర్నూల్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా దళితులపై దాడులు అధికమైనయని వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. కర్నూల్ నగరంలో కందేరు వీధిలో జరిగిన ఘర్షణలో మృతి చెందిన మాదిగ మనోహర్ కుటుంబాన్ని పరామర్శిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో దళితులపై వరుసగా దాడులు చేసి చంపుతున్న కూటమి ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులపై చిన్నచూపు చూస్తున్నారని ఆయన ఆసంతృప్తి వ్యక్తం చేశారు. మాదిగలను వరుసగా చంపుకుంటూ పోతూ ఉన్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. మనోహర్ చావుకు కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో వరుసగా ఆలూరు బొందిమడుగల కర్నూలు ప్రాంతాలలో మర్డర్లు జరుగుతున్న కూటమి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. దళితులపై దాడు దాడులను కూటమి ప్రభుత్వం తక్షణమే అరికట్టాలని ఆయన కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదేవిధంగా దళితులపై దాడులు పునరావృతరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపు ఇస్తామన్నారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీల పై జరుగుతున్న దాడులను ఆపకుంటే రాబోయే రోజుల్లో బుద్ధి చెప్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని దళితులపై దాడులు చేసిన వారిపై వారిపై కఠినంగా చర్య తీసుకోవాలని కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# పెన్షనర్ల బకాయిలకై 20వేల కోట్లు కేటాయించాలి

## వయోవృద్ధులైన పెన్షనర్ల ఆరోగ్యశ్రీ ప్రభుత్వ బాధ్యతే

## ఎస్ జి పి ఎ టి రాష్ట్ర కార్యదర్శి మేరీ ఏసు పాదం




**తెలంగాణ :** 20 24 మార్చి నుండి ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల బకాయిల చెల్లింపులకు రానున్న బడ్జెట్లో 20 వేల కోట్లు కేటాయించాలని ఎస్ జి పి ఏ టి రాష్ట్ర కార్యదర్శి మేరీ ఏసు పాదం డిమాండ్ చేశారు. పెన్షనర్లబకాయలు పెన్షనర్లకు నగదు రహిత వైద్య సేవలు పెండింగ్ డిఆర్ మంజూరు, వెల్నెస్ సెంటర్లో మెరుగైన వైద్య సేవలు తదితర డిమాండ్స్ పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఎస్జీపిఏటి పిలుపుమేరకు మంగళవారం నాడు రెండోరోజు దీక్షలను మేరీ ఏసు పాదం ప్రారంభించి మాట్లాడారు ఎస్ జి పి ఏ టి జిల్లా అధ్యక్షులు పరిష పుల్లయ్య అధ్యక్షతన జరిగిన పెన్షనర్ల రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పెన్షనర్ల వరస మరణాలకు ప్రభుత్వం స్పందించకపోవడం శోచాచనీయం అని అన్నారు. రెండవ రోజు మహిళ పెన్షనర్ల నిరాహార దీక్షలో కూర్చునగా పెద్ద సంఖ్యలో ఫిన్షనర్లు హాజరయ్యారు. పెన్షనర్ల న్యాయమైన సమస్యలు సత్వారం పరిష్కరించాలని పెన్షనర్ల బకాయిల చెల్లింపులకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని, ఉద్యోగ విరమణ బకాయిలు అందక పదుల సంఖ్యలో పెన్షనర్లు మరణించారని, ప్రభుత్వం తక్షణం స్పందించాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి రాజేశ్వరరావు జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్, టిపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు పి నాగిరెడ్డి, జిటిఏ నాయకులు నాగయ్య నాయకులు రవికుమార్ తదితరులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముందుగా ఈ మధ్యకాలంలో పెన్షన్ బకాయిలు రాక మరణించిన పెన్షనర్ల చిత్రపటం వద్ద నివాళులర్పించారు. వయోవృద్ధులైన సీనియర్ పెన్షనర్లు కూతురు కృష్ణమూర్తి (80) కల్వకుంట్ల హనుమంతరావు (75) పసుమర్తి రామచంద్రరావు (76) పెన్షనర్ల రిలే నిరాహార దీక్షకు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాయల రవికుమార్ విద్యాసాగర్ కృష్ణకుమారి పెదమల్ల సత్యనారాయణ రామకోటేశ్వరరావు, రాధాకృష్ణమూర్తి ప్రసాదరావు, సుధాకర్ లక్ష్మి సుజాత అంజలి అన్నమ్మ ఉషారాణి ఉదయ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# అగ్రకుల అహంకారానికి రెండు నెలల పసికందు బలి: రెడ్లకు బుద్ధి చెప్తాం

## బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్ హెచ్చరిక

**తెలంగాణ :** స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు గడుస్తున్నా, ఇంకా కుల పిశాచి కోరలు చాస్తూనే ఉందని, అగ్రకుల అహంకారానికి రెండు నెలల పసికూన బలైపోవడం సభ్యసమాజం తలదించుకోవాల్సిన విషయమని బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రామ్ శేఖర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

### గుండెల్ని పిండేసే ఘటన:

కేవలం ఆలయంలోకి వచ్చారన్న నెపంతో, అడిగిన 100 రూపాయలు ఇవ్వలేదన్న కోపంతో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఒక దళిత దంపతులపై అమానుషంగా దాడి చేశారని ఆయన మండిపడ్డారు. రెండు గంటల పాటు విచక్షణారహితంగా చిత్రహింసలకు గురిచేస్తుంటే, తన భర్తను కాపాడుకునేందుకు ఆ తల్లి తన రెండు నెలల పసికందును నిందితుడి కాళ్ల ముందు ఉంచిందని.. కనీసం బిడ్డను చూసైనా జాలి పడతాడని భావించిందని శేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. కానీ, కనికరం లేని ఆ కిరాతకుడు పసికందు అని కూడా చూడకుండా కాలితో తన్నడంతో ఆ పసిప్రాణం గాలిలోనే కలిసిపోయిందని ఆయన కన్నీటి పర్యంతమయ్యారు.

### ఓటు విలువ గుర్తించండి:

"ప్రజలారా ఆలోచించండి! మన ఓటును బిర్యానీలకు, మద్యం సీసాలకు తాకట్టు పెట్టడం వల్లే ఇటువంటి అరాచక శక్తులు రాజ్యమేలుతున్నాయి. మన రాజ్యాధికారం మన దగ్గర లేనంత కాలం ఈ అగ్రకుల అహంకార దాడులు ఆగవు. ఓటు విలువను గుర్తించి, మన రాజ్యం మనమే స్థాపించుకోవాలి" అని ఆయన పిలుపునిచ్చారు.

### తీవ్ర హెచ్చరిక :

ఈ ఘోరానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, బాధితులకు న్యాయం జరగకపోతే బీఎస్పీ తరపున రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని.. రాబోయే రోజుల్లో అహంకారంతో ఊగిపోతున్న వారికి తగిన బుద్ధి చెప్తామని ఇబ్రామ్ శేఖర్ హెచ్చరించారు.



# సీతరామ చంద్రస్వామి కల్యాణ మహోత్సవమునకు గోటితలంబ్రాలు

## భక్తిశ్రద్ధలతో శ్రీరామ నామ స్మరణతో గోటి తలంబ్రాలు తయారీ



**తెలంగాణ :** బూర్గంపాడు మండలం లక్ష్మీపురం పంచాయతీ శివారు గుట్ట లక్ష్మీపురం శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవమునకు గోటి తలంబ్రాలు తయారు చేస్తున్న భక్తులు గుట్ట లక్ష్మీపురం మహిళలు. భక్తిశ్రద్ధలతో శ్రీరామ నామ స్మరణతో నోటి నుండి తుప్పర్లు పడకుండా మాస్కు ధరించి జయరామ జయజయరామ నామాన్ని జపిస్తూ గోటి తలంబ్రాలు తయారు చేస్తున్న భక్తులు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ భద్రాచలంలో జరిగే రామయ్య తండ్రి కళ్యాణ మహోత్సవమునకు ఉపయోగించే తలంబ్రాలకు ఒక విశిష్ట ఉందని ప్రపంచంలో ఎక్కడ ఏ దేవాలయంలో చేయని విధంగా స్వామివారికి కళ్యాణ తలంబ్రాలను భక్తుల స్వహస్తాలతో వడ్లను గోటితో వలసి తలంబ్రాలుగా తయారుచేసి ఆ తలంబ్రాలను సీతారామ చంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో ఉపయోగిస్తారని వివిధ ప్రాంతాల నుండి భక్తులు వలసిన గోటి తలంబ్రాలను హోలీ పండుగ రోజున ఇరుముడిగా కట్టుకొని పాదయాత్రగా భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయమునకు చేరి అక్కడ జరిగే వసంతోత్సవం ఆడుకోవడం, కళ్యాణమునకు పసుపు కొట్టే కార్యక్రమంలో పాల్గొని తలంబ్రాలు కలపడం జరుగుతుందని ఇలాంటి కార్యక్రమాలు పాల్గొనడం మాకెంతో సంతోషంగా ఉందని మా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు తాటి రాధ , బచ్చల నాగలక్ష్మి, మడక మహాలక్ష్మి , పాయం కృష్ణవేణి , కారం శ్రీలేఖ, మడకం కుమారి , చరప జోలరాణి, మెండి రజిని మునలిమడుగు సర్పంచ్ పూనెం సురేంద్ర, పూనెం ధనలక్ష్మి , మడకం వెంకటేష్ , పాయం వీరాస్వామి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వెలుగుమట్ల పేదల గుడిసెల కు ల్చడాన్ని వెంటనే నిలిపివేయాలి

## అదే స్థలంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి వారికి పక్కా గృహాలు కట్టించాలి

## అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు షేక్ ఖాసిం తీవ్రంగా ఖండించారు





**తెలంగాణ :** ఖమ్మం జిల్లా వెలుగుమట్ల పేదల గుడిసెలను తొలగింపులు వెంటనే నిలిపివేయాలని అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు షేక్ ఖాసిం పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలుగుమట్ల గ్రామం నందు గత 12 సంవత్సరాలుగా భూదాన్ భూముల నందు భూమిలేని నిరుపేదలు ఇల్లు నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్నారు. ఈ భూదాన్ భూములకు సంబంధించి హైకోర్టు ఆర్డర్ ఉన్నప్పటికీ అధికార పార్టీ యంత్రాంగం మరియు మంత్రులు ప్రోత్బలంతో ఈరోజు ఉదయం పేదల ఇండ్లను కూల్చివేయడానికి వేలాది మంది పోలీసులు బలగాలు రంగంలోకి దిగి అక్కడ నివసించే వారిని భయ భవంతులకు గురిచేస్తూ జెసిబేలతో పేదల ఇండ్లను నేలమట్టం చేశారు. అక్కడ జరుగుతున్నటువంటి విషయాలను కవర్ చేయడానికి వెళుతున్న కొందరు పత్రిక విలేకరులను వెళ్లకుండా అడ్డుకోవడం అధికార పార్టీ నాయకుల నీతిమాలిన తనానికి నిదర్శనం. వాస్తవంగా ఈ భూమి భూదాన భూమి తెలుగు రాష్ట్రాలో సుమారు 65 ఎకరాలు ఉందని దీనికి ప్రత్యేకంగా ఒక ట్రస్ట్ పేరుతో పేదలకు ఉపయోగపడుతుందని అందులో భాగంగానే ఈ భూమిని 2013లో భూదాన్ భూమి యాజమాన్యం పేదలకు మనిషికి 100 గజాలు భూమిని ఇచ్చారని ఆనాటి నుంచి పేదలు ఈ భూమిలో ఇళ్ల స్థలాలు లేని పేదలు ఇల్లు కట్టుకొని నివాసముంటున్నారు. ఈ భూమిలో ఉన్న ఇండ్లను ఖాళీ చేయించాలని ఆనాడు కెసిఆర్ ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసింది. ఈనాడు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మంత్రులు పెద్ద పథకం వేసి పేదల ఇళ్లలో కూల్చి వేస్తున్నారని వెంటనే నిలుపుదల చేయాలని, పేదలకు ప్రత్యామ్నాయం చూపించి పక్క ఇండ్లు కట్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి రాగానే ఇచ్చిన హామీలను దొంగలు తొక్కి పేదల ఇండ్లను కూల్చివేయడానికి ఈరోజు కంకణం కట్టుకుంది. ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ గృహాలు నిర్మించి ఇస్తామని చెప్పి ఇప్పుడు వందలాది ఇండ్లను కూల్చివేయటం ఏమిటని నిలదీశారు. ఇప్పటికైనా కోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేసి అక్కడ ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఖమ్మం జిల్లా ఇనోవా గాథ ప్రజలు చేస్తున్న న్యాయమైన పోరాటానికి సంపూర్ణ మద్దతులు తెలియచేస్తున్నాం. ప్రభుత్వ స్పందించి జరిగిన రాష్ట్రానికి ప్రభుత్వం బాధ్యత వహించాలి, జరిగిన రాష్ట్రానికి వెంటనే కూల్చివేసిన ఇంటి స్థలంలో కొత్త ఇండ్లను నిర్మించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు షేక్ ఖాసిం డిమాండ్ చేశారు.

# ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలి

## జిల్లా ఎస్పి రోహిత్ రాజ్



**తెలంగాణ :** కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఏరైవ్ - అలైవ్ అవగాహనా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న, ఎస్పీ. రోహిత్ రాజ్,రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి,ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమమే ఎరైవ్ - ఎలైవ్ 2026,అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన. ఎరైవ్ - ఆలైవ్ క్యాంపింగ్ 2026 రెండవ విడుతలో భాగంగా మంగళవారం నాడు కొత్తగూడెం క్లబ్ నందు విద్యార్థిని,విద్యార్థులకు అవగాహనకల్పించారు.కొత్తగూడెం, డిఎస్పీ. ఆదినారాయణ ఆధ్వర్యంలో ,సబ్ డివిజన్ పోలీసులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.సుమారుగా 3000 మంది విద్యార్థిని,విద్యార్థులు వివిధ కళాశాలలు,పాఠశాలల నుండి హాజరయ్యారు.ముందుగా మిమిక్రీ కళాకారుడైన రమేష్ విద్యార్థులను తనదైన శైలిలో ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం,సీటు బెల్ట్ ప్రాధాన్యత,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు.రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా,లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ, నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించే విధంగా సివిక్ సెన్స్ ను కలిగి ఉండాలని కోరారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు,ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్,సెల్ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల



గురించి వివరించారు.విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ తమ తల్లీదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా నడుచుకుంటూ మంచిగా చదువుకుని క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలని అకాక్షించారు.అనంతరం సైబర్ నేరాలపై, ఎస్పీ. రోహిత్ రాజ్,అవగాహనకల్పించారు.అత్యాశకు పోయి, త్వరితగతిన డబ్బును సంపాదించాలనే, ఆలోచనతో చాలామంది. సైబర్ నేరాల బారిన పడి కష్టపడి సంపాదించిన నగదును కోల్పోతున్నారని, తెలిపారు.చదువుకున్నవారే ఎక్కువమంది సైబర్ నేరాలు మారిన పడుతున్నారని తెలిపారు.ఓటీపి,హనీ ట్రాప్,ఆన్లైన్ ట్రేడింగ్,సోషల్ మీడియాల ద్వారా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించారు.

### గంజాయి సేవిస్తూ పట్టుబడితే జైలుకే జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

ప్రభుత్వ నిషేధిత గంజాయిని ఎవరైనా సరఫరా చేస్తున్నట్లుగానీ,సేవిస్తున్నట్లు గానీ తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. చాలామంది యువత గంజాయి మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా గంజాయి సేవిస్తూ పోలీసులు పట్టుబడితే కేసు నమోదు చేయడమే కాకుండా జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు.అనంతరం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వన్టౌన్ సిఐ కరుణాకర్,3 టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి,ఎస్సైలు రమణారెడ్డి,ప్రవీణ్,రమాదేవి,విజయ,రాకేష్,విజయసింహారెడ్డి,ఉమ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ డయాగ్నోస్టిక్ అసోసియేషన్ షాద్ నగర్ నూతన కార్యవర్గ ఎన్నిక: అధ్యక్షుడిగా జిల్లెల్ల నవీన్ రెడ్డి



**తెలంగాణ :** షాద్నగర్ నియోజకవర్గ తెలంగాణ డయాగ్నోస్టిక్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి హోరాహోరీగా జరిగిన ఎన్నికలు ముగిశాయి. సాధారణంగా ఏకగ్రీవమయ్యే సంప్రదా యానికి భిన్నంగా, ఈసారి ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటింగ్ నిర్వహించారు. సభ్యులందరూ ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకోగా, మెజారిటీ ఓట్లతో నూతన కమిటీ ఎన్నికైంది.

**ఎన్నికైన విజేతలు వీరే:**

గౌరవ అధ్యక్షులు: రాందాస్, అధ్యక్షుడు: జిల్లెల్ల నవీన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి: అమరేకర్,ఉపాధ్యక్షుడు: రాజేష్ శివ,కార్యదర్శులు: పాండు రాథోడ్, శ్రీకాంత్, యాదగిరి,కోశాధికారి: నవీన్ చారీ, సలహాదారుడు: రాజశేఖర్,ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో కీలక పాత్ర పోషించిన మాజీ అధ్యక్షులు ఒడ్ల అరవింద్ చారీ ని సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు జిల్లెల్ల నవీన్ రెడ్డి మాట్లాడుతూ. . తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. డయాగ్నోస్టిక్ రంగంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూ, అసోసియేషన్ అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని పలువురు ప్రముఖులు అభినందించారు.

# అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ విభాగాల సమగ్ర సమీక్ష




## ఎమ్మెల్యే పాయం

**తెలంగాణ :** మణుగూరు మండలంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్)లో మంగళవారం పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అన్ని విభాగాల ఇంజనీరింగ్ అధికారులతో సమగ్ర రివ్యూ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పంచాయితీ రాజ్ శాఖ, ఇరిగేషన్ శాఖ, రోడ్, బిల్డింగ్స్ శాఖ, ఐటిడిఏ, ట్రైబల్ వెల్ఫేర్ టీఎస్, పబ్లిక్ హెల్త్ శాఖ, తెలంగాణ రెసిడెన్షియల్ సోషల్ వెల్ఫేర్ స్కూల్స్ సొసైటీకి చెందిన అధికారులతో సమీక్ష చేపట్టారు.నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, ప్రతి శాఖలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ఎమ్మెల్యే పాయం సమీక్షించారు. ప్రస్తుతం పనులు ఎంతవరకు పూర్తయ్యాయి, ఎప్పటికల్లా పూర్తి చేయగలరు, పెండింగ్లో ఉన్న పనులు ఏవి, కొత్తగా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు ఏమిటి వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.ప్రతి శాఖ అధికారి తమ పనుల పూర్తి తేదీలను స్పష్టంగా తెలియజేయాలని ఆదేశిస్తూ, నిర్ణయించిన గడువులోపు పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని కఠినంగా ఆదేశించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం, అభివృద్ధి పనులను వేగవంతం చేయడం ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ సమావేశం ద్వారా అభివృద్ధి పనుల్లో వేగం పెంచి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో సమీక్ష కొనసాగిందని తెలిపారు.ఈ సమీక్ష కార్యక్రమంలో అన్ని ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన ఈ ఈ, లు,డీ ఈ లు మరియు ఏ ఈ,లు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం

## నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**తెలంగాణ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 280 డివిజన్ జగద్గిరిగుట్ట వాసులు శ్రీమతి రామోజు లక్ష్మి గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నది చికిత్సకి సరిపడ్డ డబ్బులు లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించక వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,00,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 2,00,000/- (రెండు లక్షల రూపాయలు ) సీఎంఆర్ ఎఫ్ - ఎల్ ఓ సి మంజూరి పత్రాలను అనంత్ చారి గారికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, ఎల్లయ్య మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై స్పందిస్తూ ప్రజల పక్షాన నిలుస్తూ

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు




**తెలంగాణ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా పలు కార్యక్రమాలలో పాల్గొనాలని వారిని ఆహ్వానించారు.అదేవిధంగా ఈరోజు దుండిగల్ సర్కిల్ బహదూర్పల్లి బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు శివ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్సీ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్‌కి పలు ఆహ్వానాలను మరియు వివిధ సమస్యలపై వినతి పత్రాలు

## వినతి పత్రాలు అందజేసిన నియోజకవర్గం నాయకులు, ప్రజలు



**తెలంగాణ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లోని నివాసంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, ప్రజలు పలు ఆహ్వానాలను అందజేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానా లను స్వీకరించారు అనంతరం వారు శాలువాతో సన్మానించారు,అదేవిధంగా వివిధ సమస్యలను తెలపడానికి వచ్చిన వివిధ కాలనీ వాసులు తమ సమస్యలతో కూడిన వినతి పత్రాలు మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు, వాటిని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కలకలం రేపిన కల్తీ పాలు

**రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలుకల్తీపాలపై**

**ఫుడ్ సేఫ్టీ అధికారుల విస్తృత తనిఖీలు**



పాల నమూనాలను సేకరించి ల్యాబ్స్‌కు తరలింపు, ఫ్రిజ్‌లో నిల్వ ఉంచిన బాదం పాల ప్యాకెట్లను సైతం గుర్తించిన అధికారులు.

రాజమహేంద్రవరం కల్తీ పాల ఘటన రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పాల విక్రయ కేంద్రాలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. కృష్ణాజిల్లా మచిలీపట్నంలో పాల కేంద్రాలపై అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. రాజమండ్రి కల్తీ పాల ఘటన మరెక్కడా పునరావృతం కాకుండా ఫుడ్ సేఫ్టీ అధికారులు విస్తృత స్థాయిలో ముమ్మర తనిఖీలను చేపట్టారు.మచిలీపట్నం జిల్లా పరిషత్ సెంటర్, చిలకలపూడి సెంటర్‌లోని పాల కేంద్రాలలోని పాలను తనిఖీ చేశారు అనంతరం మచిలీపట్నంలో చిలకలపూడి ప్రాంతంలో ఎస్.ఎస్. మిల్క్, జిల్లా పరిషత్ కృష్ణవేణి మిల్క్ డైరీ పాల కేంద్రాల నుంచి పాల నమూనాలను సేకరించి ప్రయోగశాలలకు పంపారు. ఎమ్మార్పీ, మ్యానుఫ్యాక్చరింగ్ డేట్ లేని, అత్యధిక కాలం ఫ్రిజ్ లో నిల్వ ఉంచిన బాదం పాల ప్యాకెట్లను సైతం అధికారులు గుర్తించారు.

**అనంతపురంలో సైతం తనిఖీలు:** అనంతపురం నగరంలోని పలు ప్రాంతాల్లో పాలు విక్రయ కేంద్రాలపై విజిలెన్స్, ఆహార భద్రత అధికారులు తనిఖీలను చేపట్టారు. నగరంలోని శ్రీ కంఠం కూడలి, శారద నగర్, రాంనగర్ సమీపంలోని శ్రీనగర్ కాలనీ కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డు సమీపంలో రోడ్డు పక్కన పాలు విక్రయిస్తున్న వ్యాపారుల వద్ద తనిఖీలు చేశారు. ఆహార భద్రత అధికారులతో పాటు విజిలెన్స్, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు.అదే విధంగా కళ్యాణదుర్గం రోడ్డు సమీపంలో పాలలో ఉప్పు కలిసినట్లు ప్రాథమికంగా నిర్ధారించామని ఆహార భద్రత అధికారిని తస్లీమా తెలిపారు. అన్ని ప్రాంతాల్లో పాలను తనిఖీలు చేసి శాంపిల్స్ పరీక్షా కేంద్రాలకు తరలిస్తామన్నారు. ఎటువంటి కల్తీ ఉన్నట్లు తేలిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు సమీపాల్లో అపరిశుభ్ర ప్రాంతాల్లో పాలను విక్రయించకూడదని అధికారులకు వ్యాపారులకు సూచించారు."ఆహార భద్రత కమిషనర్ ఆదేశాల మేరకు విజిలెన్స్ డిపార్ట్‌మెంట్‌తో కలిసి పాల విక్రయ కేంద్రాలపై తనిఖీలను నిర్వహించాం. అన్ని ప్రాంతాల్లో పాలను తనిఖీలు చేసి శాంపిల్స్ పరీక్షా కేంద్రాలకు తరలిస్తాం. ఎటువంటి కల్తీ ఉన్నట్లు తేలినా సరే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. రోడ్డు సమీపంలో, అపరిశుభ్ర ప్రాంతాల్లో పాలను విక్రయించకూడదని వ్యాపారులకు సూచించాం.

**స్వచ్ఛమైన పాలనే విక్రయించాలి:** రాజమండ్రిలో పాల కల్తీ వల్ల మృతి చెందిన అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించటంతో అనంతపురం జిల్లాలో అధికారులు ఉదయమే ఆయా పాల అమ్మకపు కేంద్రాల వద్ద ముమ్మరంగా తనిఖీలను విస్తృతంగా చేపట్టారు. ప్రజా ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించిందని, కల్తీ లేని పాలను ప్రజలకు విక్రయించేలా చూడాలని పాల వ్యాపారులతో అధికారులు పేర్కొన్నారు.

**విజయవాడలో సైతం:ల**

విజయవాడలోని పాల బూత్‌లపై ఫుడ్ సేఫ్టీ, పశుసంవర్ధక అధికారులు దాడులు నిర్వహించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు శాంపిల్స్ సేకరించారు. ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ, పశుసంవర్ధక అధికారులు మాట్లాడారు. విజయవాడలోని 6 పాల బూత్‌లపై తనిఖీలు చేశామని అధికారులు తెలిపారు. 6 పాల బూత్‌ల నుంచి పాల శాంపిల్స్ సేకరించామన్నారు. లేబరేటరీ నుంచి మూడు రోజుల్లో రిజల్ట్ వస్తుందని తెలిపారు. పాలు కల్తీ చేసినట్టు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్లాస్టిక్ కానీ, అల్యూమినియం డబ్బాల్లో కానీ పాలను నిల్వ చేయవద్దు. కేవలం స్టెయిన్లెస్ స్టీల్ క్యాన్లలో మాత్రమే పాలను నిల్వ చేయాలని అధికారులు సూచించారు.అయితే ఫుడ్ సేఫ్టీ కమిషనర్, కలెక్టర్ ఆదేశాలతో దాడులు నిర్వహిస్తున్నామన్నారు. నిరంతరం దాడులు నిర్వహిస్తామన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం పాలలో కల్తీ చేస్తే మరణశిక్ష కూడా విధించే అవకాశం ఉందని తెలిపారు. పాల కల్తీ మామూలు నేరం కాదు మర్డర్ చేసిన నేరం కన్నా పెద్ద నేరంగా పరిగణించబడుతుందన్నారు. కృష్ణలంక సెంటర్, వన్ టౌన్, పంట కాలవ రోడ్డు, కరెన్సీ నగర్, ప్రసాదంపాడు ప్రాంతాలలో లూజ్ మిల్క్ అమ్మే వారిపై దాడులు నిర్వహించామని అధికారులు వెల్లడించారు.

**నిర్లక్ష్యం వద్దు:** ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, నిర్లక్ష్యం వహించొద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ రోజు ఉదయం శ్రీకాకుళం, రాజమహేంద్రవరం ఘటనపై సమీక్ష నిర్వహించిన సీఎం, ఇలాంటి ఘటనలు రిపీట్ కాకుండా వివిధ శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

# ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**5 నిమిషాలు లేటైనా ఎంట్రీ**

**రాష్ట్రంలో ఇవాల్టి నుంచి ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు**

**ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు**

**పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా పరీక్ష రాసేందుకు అనుమతి**



రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు తొలిరోజు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయి. ఇవాల్టి నుంచి మార్చి 18వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. మొదటి, రెండో ఏడాదికి కలిపి మొత్తం 9,97,075 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉంది. ఇందుకు సంబంధించి అధికారులు రాష్ట్రవ్యాప్తంగా 1,495 కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయి. పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు అన్ని చర్యలను చేపట్టారు. విద్యార్థుల తల్లిదండ్రుల విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకుని 5 నిమిషాలు ఆలస్యమైనా పరీక్ష రాసేందుకు అనుమతికల్పించారు. వివాదాస్పద పరీక్షా కేంద్రాలపై అధికారులు దృష్టిసారించారు.

**మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు :** పరీక్షల్లో ఎవరైనా కాపీయింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొనున్నట్టు ఇంటర్‌బోర్డు ప్రకటించింది. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా పరీక్ష రాసేందుకు అనుమతించనున్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ కేంద్రలను మూసివేయాలని అధికారులు స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. విద్యార్థులు ఎలాంటి ఆందోళన లేకుండా పరీక్ష రాయాలని కోరింది. ఇంటర్మీడియట్ జవాబుపత్రాల మూల్యాంకనం వచ్చేనెల 3వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఆ రోజు నుంచి సంస్కృతం పరీక్ష మూల్యాంకనం మొదలవుతుంది. అనంతర 3 విడతల్లో మిగిలిన సబ్జెక్టుల సమాధాన పత్రాలను దిద్దే ప్రక్రియ కొనసాగుతుంది.

**ఇంటర్ పరీక్షల విద్యార్థులకు ఆర్టీసీ ఉచిత సేవలు :** మరోవైపు ఇంటర్ విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ తగిన బస్సులను అందుబాటులోకి ఉంచింది. పరీక్షలు జరిగే రోజుల్లో విద్యార్థులకు ఇబ్బందికలగకుండా వీలైనన్నీ బస్సులు నడిపేందుకు చర్యలు చేపట్టింది. ఈ మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు. పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు పరీక్షల రోజుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు హాల్‌టికెట్ చూపించి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించవచ్చున్నారు.

# స్మార్ట్‌ఫోన్‌లోనే ఆర్టీసీ బస్‌పాస్‌లు, టికెట్‌లు

**ఇకపై బస్ పాసుల కోసం గంటలు తరబడి వేచి ఉండటం అవసరం లేదు**

**మీ టికెట్ మొబైల్ యాప్‌తో డిజిటల్ ప్రత్యేక సేవలు**

**బస్సులో క్యూఆర్ కోడ్ చూపిస్తే చాలు!**

సాంకేతికతతో పాటు మనషి జీవనశైలిలో అనేక మార్పులు వస్తున్నాయి. ఒక మంచి ప్రయాణం ప్రశాంతంగా మొదలవ్వాలంటే సరైన ప్రణాళిక అవసరం. ఒకప్పుడు బస్సు టికెట్ కావాలంటే బస్టాండ్‌కు వెళ్లి గంటల తరబడి వేయిట్ చేయడం, క్యూలైన్లలో నిలబడటం ఒక పెద్ద సవాలుగా ఉండేది. కానీ ఇప్పుడు డిజిటల్ తెలంగాణ పుణ్యమా అని మెల్లిగా అన్ని సమస్యలు తగ్గుతూ వస్తున్నాయి. రాష్ట్రంలో మన ఎక్కడ ఉన్న మన చేతిలో స్మార్‌ఫోన్ ఉంటే చాలు. దాని ద్వారా కేవలం నిమిషాల్లో బస్సు టికెట్ బుక్ చేసుకునే సౌకర్యం అందుబాటులోకి వచ్చింది.

**మీ టికెట్ మొబైల్ యాప్ బుకింగ్ :** తెలంగాణ ఆర్టీసీ తాజాగా స్మార్ట్‌ఫోన్ యాప్ ద్వారా బస్ టికెట్లు, బస్‌పాస్‌లు తీసుకునే అవకాశాన్ని ప్రయాణికులకు అందించింది. మీ టికెట్ మొబైల్ యాప్‌తో ఈ కొత్త డిజిటల్ విధానాన్ని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి, మీ సేవ కమిషనర్ రవికిరణ్‌లతో కలిసి రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సచివాలయంలో ప్రారంభించారు. అంతేకాదు దూరప్రాంతాలకు వెళ్లి ఇంటర్‌సిటీ బస్సు టిక్కెట్లను సైతం ఈ యాప్‌లోకి ఆర్టీసీ తీసుకువచ్చింది.

**బస్సులో క్యూఆర్ కోడ్ చూపిస్తే చాలు :** ప్రస్తుతం ఆర్టీసీ 1,710 బస్సులు ఆన్‌లైన్ రిజర్వేషన్ పరిధిలో ఉన్నాయి. అయితే ఈ బస్సుల్లో సగటున రోజుకు 13 వేల మంది బెంగుళూరు, తిరుపతి, విశాఖపట్నం, విజయవాడ, ఆదిలాబాద్, ఖమ్మం, మంచిర్యాల, కరీంనగర్, వరంగల్ ప్రాంతాలకు ముందస్తు రిజర్వేషన్ చేయించుకుంటున్నారు. అలానే ఈ యాప్ నుంచి కూడా టికెట్లు తీసుకోవచ్చు. డిజిటల్ టికెట్ బుక్ చేసుకున్న తర్వాత క్యూఆర్ కోడ్ చూపిస్తే సరిపోతుంది. దీంతో ప్రయాణికుల శ్రమ ఎంతో ఆదా చేస్తోంది. మారుతున్న సాంకేతికత, రవాణా రంగాల కలయికతో సామాన్య ప్రయాణికుడి జీవితం ఎంత సులభంగా మారిందనే దానికి స్మార్ట్‌ఫోన్ టికెటింగ్ విధానాన్ని చూసి తెలుసుకోవచ్చు.

**డిజిటల్‌గా ఐదు కేటగిరీల సిటీ బస్ పాస్‌లు :** ప్రస్తుతం గేటర్ హైదరాబాద్ జోన్‌లో ఎక్స్‌ప్రెస్, మెట్రోడీలక్స్, గ్రీన్ మెట్రో లగ్జరీ, ఆర్డినరీ, పుష్పక్ ఏసీ పాస్‌లు అందుబాటులో ఉన్నాయి. ఇక ఈ సేవల వల్ల ఇప్పుడిక బస్‌పాస్ కౌంటర్‌ల వద్దకు వెళ్లాల్సిన అవసరముండదు. అయితే మీ టికెట్ యాప్‌తో మొత్తం ఐదు కేటగిరీల సిటీ బస్ పాస్‌లను డిజిటల్ రూపంలో కొత్తగా ప్రవేశపెట్టింది. ఇందులో రెన్యువల్ చేసుకోవచ్చు. ఇకపై జేబులో పాస్ తీసుకెళ్లాల్సిన అవసరం లేదు. టీ-24 టికెట్ తీసుకుని హైదరాబాద్ అంత తిరిగివారు. కానీ ఇప్పుడు అది కూడా యాప్‌లోనే తీసుకోవచ్చు. ఫాన్‌లో యాక్టివేట్ చేసుకున్నప్పటి నుంచి 24 గంటలు ప్రయాణం చేయొచ్చు.

**స్మార్ట్‌ఫోన్ వల్ల కలిగే ప్రయోజనాలు :**

బస్టాండ్‌కు వెళ్లి క్యూలో నిలబడాల్సిన అవసరం లేదు. ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా టికెట్ బుక్ చేసుకోవచ్చు.

పండుగలు, సెలవు రోజుల్లో రద్దీ ఎక్కువగా ఉంటుందని బయటపడన అవసరం లేదు.

అక్కడికి వెళ్లి చిల్లర కోసం ఇబ్బంది పడన అవసరం లేదు. ఫోన్ పే, గూగుల్ పే ద్వారా సులభంగా చెల్లించవచ్చు.

యాప్ ద్వారా బుక్ చేసుకున్నప్పుడు అప్పుడప్పుడు రాయితీలు, క్యాష్‌బ్యాక్ ఆఫర్లు కూడా వస్తాయి.

**ఈ యాప్‌ను ఎలా ఉపయోగించాలంటే :**

ముందుగా మీ మొబైల్ నంబర్‌తో లాగిన్ అవ్వాలి.

మీరు ఎక్కడికి వెళ్లాలనుకుంటున్నారో? దానిపై క్లిక్ చేయండి.

బస్ పాస్ కావాలనుకుంటే టీజీఆర్టీసీ పై క్లిక్ చేయండి

ఆ తర్వాత స్క్రీన్‌పై వన్‌డే పాస్, ఆర్టినరీ పాస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ పాస్‌లు ఇలా అప్షన్స్ కనిపిస్తాయి.

దానిలో వన్‌డే పాస్ క్లిక్ చేయగానే జెనడర్ సెలక్ట్ చేసుకుని మీ పేరు, వయసు ఎంట్రీ చేయాలి.

ఫోన్ పే, గూగుల్ ప్లే ద్వారా పేమెంట్ చేస్తే చాలు స్కానర్ అందుబాటులోకి వస్తుంది.

మీ బస్ ఎక్కినప్పుడు ఆ క్యూఆర్ కోడ్‌ని చూపిస్తే చాలు.

# తరతరాలుగా అన్నాచెల్లెళ్ల మధ్య ఆస్తి గొడవలు


**భూమి విక్రయించడంతో వ్యక్తి మృతి**

**30 ఏళ్లుగా అన్నాచెల్లెళ్ల మధ్య ఆస్తి గొడవలు**

**వేరొకరికి భూమి విక్రయించిన చెల్లి రాధ**

**కొనుగోలు చేసిన వాళ్లతో అన్న భార్య రేణుక గొడవ**

**జరిగిన తగదాలో ఒకరి హత్య**



దశాబ్దాలుగా వివాదంలో ఉన్న భూమి అది రక్త సంబంధీకుల మధ్యే చిచ్చురేపిన ఆస్తి అది. 33 ఏళ్లుగా ఆ పొలం కోసం వారు పోట్లాడుతూనే ఉన్నారు. తమ పేరిట ఆస్తి రాసిచ్చేయాలని బెదిరిస్తూనే ఉన్నారు. ఆ పొలం వైపు ఎవరైనా కన్నెత్తి చూశారా ఇక అంతే సంగతులు. అలాంటి వివాదాస్పద ఆస్తి గొడవ పరిష్కరించేందుకు ముందుకొచ్చిన పెద్ద మనిషికి ఏమైంది? తొలి నుంచి ఆ భూమిపై వివాదం చేస్తున్నవారు ఆ పెద్ద మనిషికి ఎలాంటి ఆపద తలపెట్టారు? అసలు వివాదాస్పద ఆస్తి విషయంలో అతను జోక్యం చేసుకోవడానికి కారణమేంటి.

**ఏళ్ల తరబడి కొట్టుకుంటూనే చివరికి ఇలా :** భార్యాభర్తల ఘర్షణలో అయినా తలదూర్చొచ్చేమోగానీ కుటుంబ ఆస్తుల గొడవలో మాత్రం వేలు పెట్టకూడదని నానుడి. గజం స్థలం కోసం ఏళ్ల తరబడి కొట్టుకుంటూనే ఉంటారు. పొలాలు బీడ్లుపడినా ఫర్వాలేదు గానీ సెంటు స్థలం మాత్రం వదులుకోరు. అందుకే గ్రామాల్లో ఈ పొలాల పంచాయితీలు ఏళ్లతరబడి సాగుతుంటాయి. అలాంటి తగాదాల్లో తలదూర్చితే అంతే సంగతులు. ఈ విషయం తెలియని ఓ పెద్దమనిషి వివాదాస్పద ఆస్తి కొనుగోలు చేసి కోరి ప్రాణం మీదకు తెచ్చుకున్నాడు. చౌకగా వస్తుందని ఆశపడి చావుకు దగ్గరయ్యాడు.

**అసలేం జరిగిందంటే :** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం చెల్లాపూర్‌కు చెందిన రామవ్వ తన పేరిట ఉన్న 11 ఎకరాల భూమిని 1993లో కుమార్తె నూతి రాధ పేరిట రాసిచ్చేసింది. తల్లి తనకు కాకుండా తన సోదరికి భూమి రాసివ్వడంపై కుమారుడు పెద్దబాల్‌రెడ్డి, అతని భార్య రేణుక తొలి నుంచి గుర్రుగా ఉన్నారు. ఎప్పటికప్పుడు ఆ భూమి తిరిగి తమ పేరిట రాయించుకునేందుకు ఎన్నో ఎత్తులు వేశారు. రాధను ఎన్నోమార్లు బెదిరించినా ఆమె తిరిగి ఆ భూమిని వారి పేరిట రాయలేదు. అప్పటి నుంచి రెండు కుటుంబాల మధ్య ఆ భూమి గురించి వివాదం కొనసాగుతూనే ఉంది.

**మూడు నెలల క్రితమే రిజిస్ట్రేషన్ పూర్తి :** అయితే రాధ ఎప్పటికప్పుడు ఆ భూమిని అమ్మడానికి ప్రయత్నించినా పెద్దబాల్‌రెడ్డి కుటుంబం అడ్డుపడుతూనే ఉంది. దీంతో ఈ వివాదాస్పద భూమి కొనడానికి ఎవరూ ముందుకురావడం లేదు. ఈ క్రమంలో పెద్ద బాల్‌రెడ్డి చనిపోవడంతో రాధ ఆ భూమిని స్థానికంగా ఉండే రాజకీయ నాయకుడు వంగ బాల్‌రెడ్డి ద్వారా అమ్మకానికి పెట్టింది. అతను తన చెల్లి నీరజ పేరిట ఆ భూమి కొనుగోలు చేశాడు. మూడు నెలల క్రితమే భూమి రిజిస్ట్రేషన్ పూర్తయ్యింది. అయితే అప్పటి నుంచి బాల్‌రెడ్డి, రేణుక మధ్య గొడవలు జరుగుతున్నాయి. అయితే ఈ ఏడాది భూమి సాగు చేయడం కోసం బాల్‌రెడ్డి జేసీబీతో పొలం చదును చేయిస్తుండగా రేణుక, ఆమె కుమారుడు సోమేశ్వరరెడ్డి అక్కడికి వచ్చి మరోసారి గొడవపడ్డారు. తమ భూమినే కొనుగోలు చేస్తావా అంటూ కోపంతో రగిలిపోయారు. రేణుక బాల్‌రెడ్డిని గట్టిగా పట్టుకోగా ఆమె కుమారుడు సోమేశ్వర్‌రెడ్డి కత్తితో పొడిచి చంపేశాడు."పంటపొలాల్లో ఈ గ్రామానికి సంబంధించినటు వంటి వ్యక్తి దారుణ హత్యకు గురి కావడం జరిగింది. దీనికి హత్యకు ప్రధాన కారణం భూ సమస్యలు, భూ వివాదాలు కారణమని ప్రాథమికంగా తెలుస్తున్నది. దీంట్లో చంపినవారు ఎవరైతే రేణుకారెడ్డి, కుమారుడు సోమేశ్వర్‌రెడ్డి ఇద్దరు కూడా కలిసి చంపినట్లుగా ప్రాథమికంగా అనిపిస్తున్నది. రేణుకారెడ్డి పోలీస్ స్టేషన్‌లో లొంగిపోవడం జరిగింది.

**ఠాణాలో లొంగిపోయిన రేణుకా :** బాల్‌రెడ్డిని హత్య చేసిన అనంతరం నిందితులిద్దరూ అక్కడి నుంచి పరారయ్యారు. అనంతరం రేణుక పోలీసుల ఎదుట లొంగిపోయి హత్య తానే చేశానంటూ నేరం అంగీకరించింది. కానీ పోలీసులు విచారణ జరిపి కుమారుడు సోమేశ్వర్‌రెడ్డిని కూడా అదుపులోకి తీసుకున్నారు. పాపం వివాదాస్పద భూమి విషయంలో తలదూర్చి బాల్‌రెడ్డి ప్రాణాలు తీసుకున్నాడు. అటు ఎన్నో ఏళ్లుగా ఆ భూమి కోసమే కొట్లాడుతూ ఏం సాధించకపోగా తల్లీ, కుమారులిద్దరూ జైలుపాలయ్యారు.

# శ్రీకాకుళంలో కలవరపెడుతున్న డయేరియా

**3 రోజుల్లో 76 కేసులు నమోదు**

**శ్రీకాకుళం నగరపాలకసంస్థ పరిధిలో**

**ప్రబలుతోన్న డయేరియా కేసులు**

**దమ్మలవీధి, మంగువారితోట, కాకివీధి,**

**గుడివీధిలో ఇంటింటా కొనసాగుతున్న సర్వే**

**మెరుగైన పారిశుద్ధ్యం కోసం స్పెషల్ డ్రైవ్**

**నిర్వహించిన కార్పొరేషన్ సిబ్బంది**



శ్రీకాకుళం జిల్లాలో డయేరియా ప్రబలుతోంది. గడిచిన 3 రోజుల్లో 76 కేసులు నమోదయ్యాయి. శ్రీకాకుళం నగరంలోని దమ్మలవీధి, గోల్కొండ రేవు, కాకివీధి, మంగువారితోట పరిసర ప్రాంతాల్లో డయేరియా అతిసారం విజృంభిస్తోంది. అధికారిక లెక్కల ప్రకారం 76 మంది ఆసుపత్రుల పాలయ్యారు. వీరిలో ఒకరు మృతి చెందగా, మరొకరిది అనుమానాస్పద మృతిగా అధికారులు చెప్తున్నారు. మృతుడి కుటుంబానికి సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే శంకర్ రూ.10 లక్షల పరిహారం అందజేశారు. దీంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. మరోపక్క అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. బాధితులకు జీజీహెచ్, జెమ్స్, కిమ్స్ ఆసుపత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. ఇంటింటా సర్వేలో భాగంగా స్వల్ప లక్షణాలతో బాధపడేవారిని గుర్తించి వారికి స్థానికంగానే వైద్య శిబిరాల్లో సేవలందిస్తున్నారు.

**ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం వహించొద్దు:** ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని నిర్లక్ష్యం వహించొద్దని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. శ్రీకాకుళం జిల్లాలో డయేరియాపై సమీక్ష నిర్వహించారు. వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. శ్రీకాకుళంలో చికిత్స పొందుతున్న ఇద్దరి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఒకరు వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారని అధికారులు వివరించారు. చికిత్స పొందుతున్న మరొకరికి డయాలసిస్ అందిస్తున్నామన్నారు. వీరిద్దరి వైద్య చికిత్సపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం సూచించారు. క్షేత్రస్థాయిలో ఇంకా ఏమైనా కేసులు నమోదవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

**పారిశుధ్య నిర్వహణ చేపట్టాలి:** శ్రీకాకుళంలో డయేరియా పరిస్థితిపై మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డయేరియా ప్రబలిన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదనపు సిబ్బందితో పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని మంత్రి నారాయణ ఆదేశించారు.డయేరియాతో చికిత్స పొందుతున్న బాధితులను ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరామర్శించారు. అలాగే డయేరియాతో మృతి చెందిన సురేష్ కుటుంబానికి కూటమి ప్రభుత్వం తరుపున రూ.10 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న ఎమ్మెల్యే హుటాహుటిన మంగళవారం రాత్రి శ్రీకాకుళం చేరుకున్నారు. వచ్చిన వెంటనే ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

**బాధితులు కోలుకుంటున్నారు:** అనంతరం ఈ ఘటనలో మృతి చెందిన సురేష్ కుటుంబసభ్యులకు కలిసి ఓదార్చారు. ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. దమ్మలవీధి, మంగువారితోట, కాకివీధి, గుడివీధిలో ఇంటింటా సర్వే చేయించామని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఇప్పుడిప్పుడే బాధితులు కోలుకుంటున్నారని ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు.

**ట్యాంకులు క్లీన్:** అతిసార వ్యాధి నివారణకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఓవర్ హెడ్ ట్యాంకులను నిరంతరం క్లీనింగ్ చేస్తున్నామని, నిరంతరం పర్యవేక్షణ, సర్వే చేయడం, వ్యక్తిగత శుభ్రత పెంచేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జల్ జీవన్ ద్వారా సురక్షితనీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు శాసన మండలిలో ఈ విషయమై ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు. నిర్వహణ చేయడంలో లోపం వల్లే డయేరియా ప్రబలుతోందన్న విపక్ష నేత బొత్స సత్యనారాయణ భవిష్యత్తులో అతిసార వ్యాధి వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అతిసార వ్యాధికి నీటి కలుషితమే ప్రధాన కారణమన్న మంత్రి, గతంలో గ్రామాల్లో నిధుల్లేక నీటి ట్యాంకులు శుభ్రం చేయలేదని, నిర్వహణ లోపించడంవల్లే వ్యాధి ప్రబలిందన్నారు. నీరు కలుషితం కాకుండా ప్రత్యేకంగా నిర్వహణ చేస్తున్నామని మంత్రి తెలిపారు.



# ఆ సంఘటన నన్ను ఎంతగానో గాయపరిచింది..

తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో వరుస విజయాలతో దూసుకుపోతుంది యంగ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్. తాజాగా ఒక ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు. బ్లాక్ బస్టర్ హిట్ 'కార్తికేయ-2' షూటింగ్ సమయంలో జరిగిన ఒక సంఘటన తనను ఎంతగా కలచివేసిందో ఆమె వివరించారు. 'కార్తికేయ-2' షూటింగ్ సమయంలో సెట్స్‌లో ఒక మేకపిల్ల ఉండేదని, దానితో తాను ఎంతో ఇష్టంగా ఆడుకునేదాన్ని అని అనుపమ తెలిపారు. "ఆ మేకపిల్లతో గడపడం నాకు చాలా సంతోషాన్ని ఇచ్చేది. అయితే ఒకరోజు షూటింగ్ గ్యాప్‌లో మాకు మటన్ బిర్యానీ వడ్డించారు. నేను తింటున్న సమయంలో నా అసిస్టెంట్ నా దగ్గరకు వచ్చి నవ్వుతూ.. 'మేడం, మీరు ఇప్పుడు తింటున్నది మీరు ఇందాక ఆడుకున్న మేకపిల్లనే' అని చెప్పాడు" అంటూ ఆనాటి చేదు జ్ఞాపకాన్ని గుర్తు చేసుకున్నారు. అసిస్టెంట్ చెప్పిన మాట వినగానే తాను ఒక్కసారిగా షాక్‌కు గురయ్యానని, వెంటనే వాంతులు చేసుకున్నానని అనుపమ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సంఘటన తనను ఎంతగా గాయపరిచిందంటే.. అప్పటి నుంచి తాను మటన్ ముట్టుకోవడమే మానేశానని తెలిపారు. దాదాపు కార్తికేయ-2 సమయం నుంచి ఇప్పటి వరకు మటన్ జోలికి వెళ్ళలేదని, అయితే ఇటీవల కాలంలోనే మళ్ళీ నెమ్మదిగా తినడం ప్రారంభించానని ఆమె వెల్లడించారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న వారంతా.. మూగజీవాల పట్ల ఆమెకు ఉన్న ప్రేమే ఆమెను అన్ని ఏళ్లపాటు మటన్‌కు దూరంగా ఉంచిందని, అనుపమ సున్నిత మనస్తత్వాన్ని మెచ్చుకుంటున్నారు. ఇక అనుపమ సినిమాల విషయానికొస్తే.. ఇటీవల 'లాక్‌డౌన్' సినిమాతో అలరించిన అనుపమ, ప్రస్తుతం 'క్రేజీ కళ్యాణం' అనే సినిమాలో నటిస్తున్నారు.



## అత్యంత తక్కువ టికెట్ ధరకు హే బల్‌వంత్

కొన్ని సంవత్సరాల వెనక్కి వెళ్లినట్లయితే తెలుగు సినిమా పరిశ్రమలో టికెట్ ధరలు కాస్త తక్కువగా ఉండేవి. అలాగే ఓటీటీల వెసులుబాటు కూడా లేదు.దానితో పెద్ద ఎత్తున ఫ్యామిలీ ఆడియన్స్, యూత్, కామన్ ప్రేక్షకులు కూడా సినిమాను థియేటర్కు వెళ్లి చూసేవారు. దానితో కాస్త మంచి సినిమాలకు సూపర్ వసూళ్లు దక్కడం, యావరేజ్ సినిమాలు కూడా బ్రేక్ ఈవెన్ ను కంప్లీట్ చేసుకునేవి. కానీ కొన్ని సంవత్సరాలుగా స్టార్ హీరోల సినిమాలకు టికెట్ ధరలను భారీగా పెంచుతున్నారు. అలాగే కొంచెం క్రేజ్ ఉన్న సినిమాల టికెట్ ధరలను కూడా అలాగే పెంచేస్తున్నారు. ఇక సినిమా విడుదల అయ్యి నెల తిరగకుండానే ఓటీటీలోకి వచ్చేస్తున్నాయి. దానితో చాలామంది ప్రేక్షకులు అంత డబ్బు పోసి సినిమాను థియేటర్కు వెళ్లి చూడాలా? నెల రోజుల్లోనే ఇంట్లో అంతా కలిసి చూడొచ్చు అనే అభిప్రాయానికి వచ్చేసారు. దానితో స్టార్ హీరోల సినిమాలకు బ్లాక్బస్టర్ టాక్ వచ్చిన సందర్భంలో, మరికొన్ని సినిమాలకు మాత్రమే పెద్ద ఎత్తున కలెక్షన్లు వస్తున్నాయి. చాలా చిత్రాలు బ్రేక్ ఈవెన్ కావడం కష్టంగా మారింది. దానితో చిన్న సినిమాల నిర్మాతలు కొత్త స్ట్రాటజీతో ముందుకు వస్తున్నారు. తమ సినిమాను అత్యంత తక్కువ టికెట్ ధరకు చూడండి అని ఆఫర్లు ఇస్తున్నారు. తాజాగా ఇదే ఫార్ములాను సుహాస్, శివానీ నాగారం జంటగా గోపి అచ్చర దర్శకత్వంలో రూపొందిన హే బల్‌వంత్ మూవీ యూనిట్ కూడా ఫాలో అయ్యింది. తాజాగా ఈ మూవీ బృందం వారు 99 రూపాయలకే రెండు తెలుగు రాష్ట్రాల్లోని మేజర్ స్క్రీన్లలో ఈ సినిమాను ప్రదర్శిస్తున్నట్లు, తక్కువ టికెట్ ధరకు ఈ సినిమాను చూసి ఎంజాయ్ చేయండి అని ఆఫర్ను ఇచ్చారు. మరి ఈ ఆఫర్ సినిమా వసూళ్లపై ఏ స్థాయి ప్రభావాన్ని చూపిస్తుందో చూడాలి.



# ఆ సమయంలో మళ్ళీ ఎవరినైనా నమ్ముతానని అనుకోలేదు..

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేశారు. గత కొద్ది కాలంగా ఇండస్ట్రీకి దూరంగా ఉన్న ఆమె 'మా ఇంటి బంగారం' సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు.ఈ మూవీ పనుల్లో బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో.. తాజాగా, ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె తన వ్యక్తిగత జీవితం గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా నాగచైతన్యతో విడాకుల తర్వాత తన పరిస్థితి ఎలా ఉండేదో, రాజ్ నిడిమోరు పరిచయం తనను ఎలా మార్చిందో ఆమె వివరించారు. "నేను విడాకులు తీసుకున్న సమయంలో చాలా కుంగిపోయాను. నా చుట్టూ ఒక గోడ కట్టుకుని ఎవరినీ రానివ్వలేదు. మళ్ళీ ఎవరినైనా నమ్ముతానని లేదా వేరొకరిపై ఆధారపడతానని అస్సలు ఊహించలేదు. కానీ, రాజ్ అందించిన ప్రేమను, స్నేహాన్ని స్వీకరించే మనస్తత్వం నాకు ఉండటం నా అదృష్టం. రాజ్ లాంటి వ్యక్తి నా జీవితంలో ఉండటం వల్ల నేను ఇప్పుడు ఒక మంచి మనిషిగా మారాను" అని సమంత ఎమోషనల్ అయ్యారు. తనలో వచ్చిన ఈ సానుకూల మార్పును అందరూ గమనిస్తున్నారని, తన పాత స్నేహితురాలు కూడా ఈ విషయాన్ని నేరుగా చెప్పారని సమంత పేర్కొన్నారు. విడిపోయిన ప్రారంభ రోజుల్లో చాలా లో-ఫేజ్‌లో ఉన్న తనకు, రాజ్‌తో ఏర్పడిన స్నేహం జీవితం పట్ల ఉన్న నమ్మకాన్ని మార్చేసిందని ఆమె వెల్లడించారు. 2021లో 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' సెట్స్‌లో వీరిద్దరికీ పరిచయం ఏర్పడగా, అది కాలక్రమేణా బలపడి గతేడాది వివాహ బంధానికి దారితీసింది. పెళ్లి చేసుకుని వివాహ బంధంలోకి అడుగుపెట్టిన ఈ జంట తమ పర్సనల్ లైఫ్‌ను ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు.



# అన్నం పెట్టే ఇండస్ట్రీని గౌరవించండి

టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలిగి, ప్రస్తుతం బాలీవుడ్‌లోనూ బిజీగా ఉన్న రకుల్ ప్రీత్ సింగ్, తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొని నటుల బాధ్యతలపై చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.ఒక నటిగా తన వృత్తి పట్ల తనకు ఎంత గౌరవం ఉందో చెబుతూ, భాష తెలియకుండా నటించే వారిపై ఆమె పరోక్షంగా చురకలు వేశారు. చాలామంది నటీనటులు ఇతర భాషల్లో నటించేటప్పుడు డైలాగులకు బదులుగా కేవలం అంకెలు (1, 2, 3) లేదా 'అఆ' లు చెబుతూ మేనేజ్ చేస్తుంటారు. దీనిపై రకుల్ స్పందిస్తూ.. "నేను స్వతహాగా మోసగత్తెను కాదు. సెట్స్‌లో 1, 2, 3 లేదా అ ఆ అని చెప్పి నా లైన్లను నేను పూర్తి చేయలేను. ఒక పరిశ్రమ మనకు అన్నం పెడుతున్నప్పుడు మనం దాన్ని గౌరవించాలి. మనకు ఇంత ప్రేమను ఇస్తున్నప్పుడు.. కనీసం ఆ భాషను నేర్చుకోవడం మనం చేయాల్సిన కనీస బాధ్యత" అని ఆమె స్పష్టం చేశారు. తనకు ఎలాంటి పాత్రలు చేయాలని ఉందనే విషయంపై రకుల్ మాట్లాడుతూ.. "ఒక నటిగా నాకు విభిన్నమైన, ముఖ్యంగా నెగటివ్ రోల్స్ చేయడమంటే చాలా ఇష్టం. అది చాలా ఆకర్షణీయంగా అనిపిస్తుంది. అయితే ఇందులో ఒక సమస్య ఉంది. మీరు ఒకసారి నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రల్లో కనిపిస్తే, మేకర్స్ మిమ్మల్ని మళ్ళీ 'గర్ల్ నెక్స్ట్ డోర్' (పక్కింటి అమ్మాయి) పాత్రల్లో చూడటానికి ఇష్టపడరు" అని తన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక నటిగా పరిపూర్ణత కోసం తాను పడే తపనను వివరించిన రకుల్, భాష ఏదైనా సరే అందులో లీనమై నటించడమే తన విజయ రహస్యమని చెప్పుకొచ్చారు.

# నెమ్మదించిన కీలక రంగాలు..

**నవంబర్‌లో 1.8 శాతంగా నమోదు కీలక రంగాలు మళ్లీ నెమ్మదించాయి.**
**క్రూడాయిల్, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, విద్యుత్ రంగాల్లో నెలకొన్న నిస్తేజం కారణంగా గత నెలకుగాను కీలక రంగాల్లో వృద్ధి 1.8 శాతానికి పరిమితమైంది.**
**నెమ్మదించిన కీలక రంగాలు.. నవంబర్‌లో 1.8 శాతంగా నమోదు**



న్యూఢిల్లీ, డిసెంబర్ 22 : కీలక రంగాలు మళ్లీ నెమ్మదించాయి. క్రూడాయిల్, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, విద్యుత్ రంగాల్లో నెలకొన్న నిస్తేజం కారణంగా గత నెలకుగాను కీలక రంగాల్లో వృద్ధి 1.8 శాతానికి పరిమితమైంది. క్రితం ఏడాది ఇదే నెలలో నమోదైన 5.8 శాతం వృద్ధితో పోలిస్తే భారీగా పడిపోయినట్లు కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టంచేశాయి.కానీ, అక్టోబర్ నెలలో నమోదైన వృద్ధితో పోలిస్తే మాత్రం మెరుగైన వృద్ధిని కనబరిచాయి. ఈ ఏడాది అక్టోబర్ నెలలో మైనస్ 0.1 శాతానికి పడిపోయాయి. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి నవంబర్ మధ్యకాలంలో కీలక రంగాల్లో వృద్ధి సగానికి సగం 2.4 శాతానికి పడిపోయాయి. అంతక్రితం ఏడాది ఇది 4.4 శాతంగా నమోదైంది.

# 85 వేల పాయింట్ల పైకి సెన్సెక్స్

**దేశీయ స్టాక్ మార్కెట్లు తిరిగి కోలుకున్నాయి.**
**బ్లూచిప్ సంస్థలతోపాటు విదేశీ పెట్టుబడులు పుంజుకోవడం, అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న ర్యాలీ కారణంగా సూచీలు రికార్డు స్థాయిలో లాభపడ్డాయి.**
**85 వేల పాయింట్ల పైకి సెన్సెక్స్**




ముంబై, డిసెంబర్ 22 : దేశీయ స్టాక్ మార్కెట్లు తిరిగి కోలుకున్నాయి. బ్లూచిప్ సంస్థలతోపాటు విదేశీ పెట్టుబడులు పుంజుకోవడం, అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న ర్యాలీ కారణంగా సూచీలు రికార్డు స్థాయిలో లాభపడ్డాయి. అమెరికా ఫెడరల్ రిజర్వు మరోసారి వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటం కూడా మదుపరులను కొనుగోళ్ల వైపు నడిపించాయి. దీంతో సెన్సెక్స్ తిరిగి 85 వేల పైకి, నిఫ్టీ 26,100 పాయింట్లను అధిగమించింది.మార్కెట్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 638.12 పాయింట్లు అందుకొని 85,567.48 పాయింట్లకు చేరుకోగా, నిఫ్టీ 206 పాయింట్లు ఎగబాకి 26,172.40 వద్ద నిలిచింది. సూచీల్లో ట్రెంట్ 3.56 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటె ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టీసీఎస్‌లు మూడు శాతం వరకు బలపడ్డాయి. అలాగే భారతీ ఎయిర్‌టెల్, భరత్ ఎలక్ట్రానిక్స్, టాటా మోటర్స్, రిలయన్స్, మారుతి షేర్లు కూడా లాభాల్లో ముగిశాయి. కానీ, ఎస్బీఐ, కొటక్ మహీంద్రా బ్యాంక్, ఎల్అండ్‌టీ, టైటాన్ షేర్లు నష్టపోయాయి.

# ఒక్కటి చాలు..

**రోజురోజుకూ ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ల వినియోగం పెరుగుతున్నది.**
**ఫోన్, ట్యాబ్, ల్యాపీ.. ఇలా ఒక్కరే మూడునాలుగు ఉపకరణాలను వాడాల్సి వస్తున్నది.**
**వీటికోసం మళ్లీ వేర్వేరు చార్జర్స్ ఉండాల్సిందే!**
**ఇక వేరే దేశాలకు వెళ్లినప్పుడు అక్కడి విద్యుత్ వినియోగానికి అనుగుణంగా.. వేరేవి వాడాల్సిందే!**
**ఈ సమస్యకు ఒకే ఒక్క పరికరం పరిష్కారం చూపుతున్నది.**




రోజురోజుకూ ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ల వినియోగం పెరుగుతున్నది. ఫోన్, ట్యాబ్, ల్యాపీ.. ఇలా ఒక్కరే మూడునాలుగు ఉపకరణాలను వాడాల్సి వస్తున్నది. వీటికోసం మళ్లీ వేర్వేరు చార్జర్స్ ఉండాల్సిందే! ఇక వేరే దేశాలకు వెళ్లినప్పుడు అక్కడి విద్యుత్ వినియోగానికి అనుగుణంగా.. వేరేవి వాడాల్సిందే! ఈ సమస్యకు ఒకే ఒక్క పరికరం పరిష్కారం చూపుతున్నది.'మోమ్యాక్స్-1 వరల్డ్' పేరుతో వచ్చిన ఈ ఆల్ ఇన్ వన్ వరల్డ్ ట్రావెల్ అడాప్టర్.. ప్రపంచవ్యాప్తంగా 200 కంటే ఎక్కువ దేశాలను కవర్ చేస్తుంది. మీ ప్రయాణ సమయంలో ప్లగ్‌లను మార్చడంలో ఉండే అన్ని సమస్యలకూ పరిష్కారం చూపుతుంది. ఇందులో జపాన్, అమెరికా, ఆఫ్రికా ఖండం (ఏయూ), యూరోపియన్ యూనియన్ దేశాలు, ఇంగ్లాండ్ దేశాల్లో పనిచేసే యూనివర్సల్ అవుట్‌లెట్ ఉంటుంది. కాబట్టి, ఆయా దేశాల్లోని ప్లగ్ పాయింట్లకు అనుగుణంగా దీన్ని వాడుకోవచ్చు.ఇందులో మూడు యూఎస్‌బీ సీ, రెండు యూఎస్‌బీ ఏ, పోర్టులతోపాటు 1 ఏసీ అవుట్‌లెట్ ఉంటాయి. 70 వాట్స్ పవర్‌తో ల్యాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్, ట్యాబ్లెట్, పవర్ బ్యాంక్, కెమెరా మొదలైన వాటిని నిమిషాల్లో పూర్తిగా చార్జ్ చేస్తుంది. ఈ పరికరాన్ని ఉపయోగించి ఒకేసారి నాలుగు పరికరాలను చార్జింగ్ చేసుకోవచ్చు. ఐఫోన్ల కోసం ఫాస్ట్ చార్జింగ్‌ను సపోర్ట్ చేస్తుంది. ఆపిల్ వాచ్‌తో సహా అన్నిరకాల స్మార్ట్‌వాచ్‌లు, ఐప్యాడ్ వంటి టాబ్లెట్లు, టీడబ్ల్యూఎస్ బడ్స్ వంటివి ఈజీగా చార్జ్ చేస్తుంది. కేవలం 226 గ్రాముల బరువుండే దీనిని ఎక్కడికైనా సులభంగా తీసుకువెళ్లొచ్చు. కాబట్టి, తరచూ ప్రయాణాలు చేసేవారికి ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. మీ సమయం, డబ్బును కూడా ఆదా చేస్తుంది.

# ఇండస్ట్రీకి షాక్.. అమాంతం పెరిగిన కరెంట్ బిల్లులు

**పరిశ్రమల నెత్తిన విద్యుత్తు బిల్లుల పిడుగు పడింది**
**అక్టోబర్‌దాకా రూ.10వేలు దాటని కరెంట్ బిల్లులు**
**నవంబర్ నుంచి రూ.60 వేలుగా వస్తున్నాయి మరి**
**ఒకటో, రెండో ఇండస్ట్రీలకు కాదు**
**రాష్ట్రంలోని మెజారిటీ పరిశ్రమలదీ ఇదే పరిస్థితి**
**దీంతో యావత్తు తెలంగాణ పారిశ్రామిక రంగం అవాక్కవుతున్నదిప్పుడు**




హైదరాబాద్, డిసెంబర్ 22 (నమస్తే తెలంగాణ) : పరిశ్రమల నెత్తిన విద్యుత్తు బిల్లుల పిడుగు పడింది. అక్టోబర్‌దాకా రూ.10వేలు దాటని కరెంట్ బిల్లులు.. నవంబర్ నుంచి రూ.60 వేలుగా వస్తున్నాయి మరి. ఒకటో, రెండో ఇండస్ట్రీలకు కాదు.. రాష్ట్రంలోని మెజారిటీ పరిశ్రమలదీ ఇదే పరిస్థితి. దీంతో యావత్తు తెలంగాణ పారిశ్రామిక రంగం అవాక్కవుతున్నదిప్పుడు. సాఫ్ట్‌వేర్ మార్పు, పవర్ ఫ్యాక్టర్ అన్‌లాకింగ్ చేయడమే ఇందుకు కారణం. ఫలితంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్ఎంఈ)ల యాజమాన్యాలు తలలు పట్టుకుంటున్నారు. ఇక పరిశ్రమ నడిచినా.. నడవకపోయినా మీటర్ రీడింగ్ మాత్రం తిరుగుతూనే ఉన్నదని నిర్వాహకులు నెత్తి, నోరు కొట్టుకుంటున్న దుస్థితి. రెండు డిస్కంల పరిధిలో కేవలం ఒక్క నెలలో జారీ అయిన అదనపు విద్యుత్తు బిల్లుల మొత్తం రూ.500 కోట్లకుపైగా ఉంటుందని చెప్తున్నారు. ఇది కొనసాగితే రాష్ట్ర పారిశ్రామిక రంగం కుదేలేనని నిపుణులు హెచ్చరిస్తుండం ఇప్పుడు మిక్కిలి ఆందోళనకరంగా మారింది.ఇదీ సంగతి..చౌటుప్పల్‌లోని ఓ పరిశ్రమ బిల్లు అక్టోబర్‌లో రూ.2,896 మాత్రమే. కానీ నవంబర్‌లో ఏకంగా రూ.30,607 వచ్చింది.గాంధీనగర్ పారిశ్రామికవాడలోని ఓ ఇండస్ట్రీకి అక్టోబర్‌లో రూ.33,681బిల్లు రాగా, నవంబర్‌లో రూ.53,229కి పెరిగింది.చర్లపల్లిలో 291 పరిశ్రమలు హెచ్‌టీ, 1600కుపైగా పరిశ్రమలు ఎల్‌టీ కనెక్షన్లతో నడుస్తున్నాయి. వీటన్నింటి బిల్లులు కలిపినా ఎప్పుడూ రూ.50 కోట్లే ఉండేవి. కానీ ఇప్పుడు రూ.100-150 కోట్లకు ఎగిశాయి.జీడిమెట్లలోని ఓ పరిశ్రమ 50శాతం ఉత్పాదకతతోనే నడుస్తున్నది. అక్టోబర్‌దాకా లక్ష రూపాయల బిల్లే రాగా, నవంబర్‌లో లక్షన్నర వచ్చింది. ఉత్పత్తి మాత్రం ఎక్కడిదక్కడే.అసలేం జరిగింది?విద్యుత్తు మీటర్లలో లాగింగ్, లీడింగ్ పవర్ ఫ్యాక్టర్‌లుంటాయి. లాగింగ్ పవర్ ఫ్యాక్టర్ అంటే కరెంట్ వోల్టేజ్ కంటే తక్కువ ప్రవహించడం. లీడింగ్ పవర్ ఫ్యాక్టర్ అంటే వోల్టేజ్ కంటే ఎక్కువ ప్రవహించడం. ఈ పవర్ ఫ్యాక్టర్ 0.9-1లోపు ఉండాలి. 0.9కు తగ్గితే జరిమానాలు విధించేవారు. అయితే ఇంతకాలం మీటర్లలో లీడింగ్ పవర్ ఫ్యాక్టర్‌ను బ్లాక్‌చేశారు. కానీ ఇప్పుడు తెరిచారు. సాఫ్ట్‌వేర్‌ను మార్చడం, పవర్ ఫ్యాక్టర్‌ను తెరువడంతో మీటర్ రీడింగ్ గిర్రున తిరుగుతున్నది. బిల్లులు అమాంతం పెరిగిపోతున్నాయి. అయితే కొన్నిచోట్ల మళ్లీ కెపాసిటర్లు పెట్టాలని డిస్కం అధికారులు చెప్తున్నారు. ఇందుకు లక్ష, 2 లక్షల రూపాయలదాకా ఖర్చవుతుంది. నిజానికి లీడింగ్ పవర్ ఫ్యాక్టర్‌కున్న లాకింగ్ వ్యవస్థను తొలగించి వినియోగించిన ప్రతి యూనిట్‌కూ బిల్లులు జారీ చేయాలని ఈఆర్సీ ఉత్తర్వులిచ్చింది. అయినా ఎవరూ పట్టించుకోలేదు. మూడు నెలల క్రితం కెపాసిటర్లు పెట్టుకోవాలని డిస్కం అధికారులు ఉత్తర్వులిచ్చారు. కొందరు కెపాసిటర్లు పెట్టుకున్నా బిల్లులు అమాంతం పెరిగాయి.లోటును పూడ్చుకునేందుకే..రాష్ట్రంలో విద్యుత్తు బిల్లులు పెంచే పరిస్థితి లేదు. పెంచితే వ్యతిరేకత ఎదురయ్యే ప్రమాదమున్నది. జనం, పారిశ్రామికవేత్తలు పెంపును తీవ్రంగా వ్యతిరేకించే అవకాశమున్నది. మరోవైపు డిస్కంల పరిస్థితి బాగాలేదు. అప్పులు, వడ్డీలు చెల్లించలేక సతమతమవుతున్నాయి. ప్రభుత్వ సబ్సిడీ ఏమాత్రం సరిపోవడం లేదు. తీవ్ర ఆర్థిక లోటుతో నడుస్తున్నాయి. దీంతో ఈ నష్టాలు, లోటును పూడ్చుకునేందుకే ప్రణాళికాబద్ధంగా పరిశ్రమలపై అదనపు భారం మోపుతున్నారని పారిశ్రామికవేత్తలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నష్టాలను భర్తీచేసే కొత్త ఎత్తుగడగా దీన్ని వారంతా అభివర్ణిస్తున్నారు.బిల్లులను ఉపసంహరించాలి. నవంబర్ నెలలో జారీచేసిన పెరిగిన బిల్లులను ఉపసంహ రించాలి. సెప్టెంబర్, అక్టోబర్ నెలల సగటు బిల్లులను నవంబర్‌లో జారీచేయాలి. పెనాల్టీలను తొలగించాలి. అధిక బిల్లులను ఎంఎస్ఎంఈ పరిశ్రమలు, ఇండస్ట్రీ వర్గాలు భరించలేకపోతున్నాయి. డీ శ్రీనివాస్ రెడ్డి, చర్లపల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పరిశ్రమలు ఆగినా రీడింగ్ పారిశ్రామికవేత్తలకు మద్దతు లేకపోయినా పర్వాలేదు. కానీ ఇలాంటి ఇబ్బందులు సృష్టిస్తే ఎవరికి చెప్పుకోవాలి. కొత్త కెపాసిటర్లకు లక్ష, రెండు లక్షల రూపాయలను ఎక్కడి నుంచి తేవాలి. ప్రభుత్వం, డిస్కం అధికారులు దీనికో పరిష్కారం చూపిస్తేనే పారిశ్రామిక రంగం ముందుకెళ్తుంది. రవీందర్ రావు, పారిశ్రామికవేత్త, హైదరాబాద్ బెంబేలెత్తుతున్న పారిశ్రామిక వేత్తలుఒక్క నెలలోనే జారీ అయిన అధిక బిల్లులను చూసి పారిశ్రామిక వేత్తలు బెంబేలెత్తిపోతున్నారు. మీటర్ రీడింగ్ ఎందుకు పెరిగిందో.. ? బిల్లులెందుకు అధికంగా వచ్చాయో ..? తెలియక తలలు పట్టుకుంటున్నారు. ఇదే విషయంపై ఈఆర్సీకి ఫిర్యాదు చేశారు. టీజీఎస్పీడీసీఎల్ అధికారులను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ క్రమంలోనే త్వరలోనే సర్కారు పెద్దలను కలిసి ఫిర్యాదుచేసేందుకూ రెడీ అవుతున్నారు. పారిశ్రామిక రంగం సమస్యల్లో ఉంది. ఆర్డర్లు లేక ఇబ్బందులు పడుతున్నాయి. చాలా పరిశ్రమలు 50-60శాతం ఉత్పాదకతతోనే నడుస్తున్నాయి. ఈ తరుణంలో విద్యుత్తు బిల్లుల రూపంలో భారీ ఉపద్రవం వచ్చిపడింది. దీన్నుంచి ఎలా బయటపడాలో తెలియక పారిశ్రామికవేత్తలు సతమతమవుతున్నారు. మొత్తానికి అదనపు బిల్లులను కట్టబోమని పారిశ్రామికవేత్తలంటున్నారు.

## 2025లో గ్లోబల్ సవాళ్లను ఎదురొడ్డి

# వృద్ధి పథంలో భారత్!

**2025లో భారత్? ఎదుర్కొన్న సవాళ్లు**
**పాకిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్తతలు పెరగడం, అమెరికా టారిఫ్‌లు, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేయాలన్న అంతర్జాతీయ ఒత్తిళ్ల వ్యూహాత్మంగా అధిగమించిన భారత్**



2025లో భారత ఆర్థిక వ్యవస్థ అద్భుతంగా రాణించింది. గ్లోబల్ స్థాయిలో ఎన్ని ప్రతికూలతలు ఎదురైనా భారత ఆర్థిక వ్యవస్థ చెక్కుచెదరకుండా నిలబడింది. ఒకవైపు పాకిస్తాన్ సరిహద్దు ఉద్రిక్తతలు, మరోవైపు అమెరికా విధించిన టారిఫ్‌లు, ఇంకోవైపు రష్యా నుంచి చమురు కొనుగోళ్లను తగ్గించాలంటూ అంతర్జాతీయ ఒత్తిళ్లు వెరసి 2025 సంవత్సరం భారత ఆర్థిక వ్యవస్థకు సవాళ్లను విసిరింది. ఈ మూడు అంశాలు భారత వృద్ధిని ప్రశ్నార్థకం చేస్తాయన్న ఊహాగానాలు వచ్చాయి. గతంలోనూ ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ మందగమనాన్ని ఎదుర్కొన్న ఉదంతాలు ఉన్నాయి. అయితే ఈ ఏడాది లెక్క మారింది. అంతర్జాతీయ సవాళ్లను గత కొన్నేళ్లుగా అమలులో ఉన్న స్థిరమైన విధానాలు, ఆర్థిక నిర్వహణలో చూపిన క్రమశిక్షణ, మౌలిక వసతులు, తయారీ రంగం, దేశీయ వినియోగ, జీఎస్?టీ 2.0 వంటి సంస్కరణలతో ఎదుర్కొని ఈ ఏడాది భారత్ ఆర్థిక స్థిరత్వాన్ని సాధించి ప్రపంచ యవనికపై తలెత్తుకొని నిలబడింది. ఆర్థిక రంగంలో భారత్ సాధించిన ప్రగతిపై ఈటీవీ భారత్ స్పెషల్ 'ఇయర్ ఎండర్-2025' కథనం.

### అంచనాలకు మించి వృద్ధిరేటు

అమెరికా టారిఫ్‌లు, పాకిస్థాన్ సరిహద్దు ఉద్రిక్తతలు, రష్యా చమురు కొనుగోళ్లపై అంతర్జాతీయ ఒత్తిళ్లు వేళ గ్లోబల్ స్థాయిలో పరిస్థితులు బాగాలేకపోయినా 2025-26 ఆర్థిక సంవత్సరంరెండో త్రైమాసికంలో భారత్ 8.2 శాతం వృద్ధిని నమోదు చేసి, ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థగా తన స్థానాన్ని పటిష్ఠం చేసుకుంది. తద్వారా ప్రపంచ దేశాలను ఆశ్చర్యపరిచింది. ఈ ఏడాది మొత్తం మీద వృద్ధి రేటు 7 శాతానికి పైగానే ఉంటుందని ఆర్‌బీఐ, ఆర్థిక నిపుణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా తయారీ, సేవా రంగాలు ఈ వృద్ధికి వెన్నెముకగా నిలుస్తాయన్న అంచనాలు వెలువడుతున్నాయి.

### భారత్? ఎదుర్కొన్న సవాళ్లు టీ 2.0 సంస్కరణ

అమెరికా విధించిన 50శాతం సుంకాల వల్ల భారత ఎగుమతులపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. ఈ క్రమంలో దేశీయంగా ఉత్పత్తుల వినియోగం పెరగాల్సిన అవసరం ఏర్పడిన వేళ జీఎస్?టీ 2.0 పేరుతో పన్ను రేట్ల హేతుబద్ధీకరణకు మోదీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సంస్కరణలు 2025లో భారత ఆర్థిక వ్యవస్థకు రక్షక కవచంలా నిలిచాయి. జీఎస్?టీ 2.0 సంస్కరణలు భారత ఆర్థిక రంగానికి బహుముఖ ప్రయోజనాలను చేకూర్చాయి. నిత్యావసర, ఎలక్ట్రానిక్ వస్తువులపై పన్ను రేట్లను తగ్గించడం వల్ల వాటి ధరలు దిగివచ్చాయి. ఇది వినియోగదారుల కొనుగోలు శక్తిని పెంచింది. ముఖ్యంగా పండుగ సీజన్లలో (అక్టోబర్, నవంబర్) రికార్డు స్థాయిలో అమ్మకాలు జరగడానికి ఈ పన్ను తగ్గింపులే కారణంగా చెప్పవచ్చు. 'మేక్ ఇన్ ఇండియా'ను ప్రోత్సహించేలా ముడిసరుకులపై పన్నులను క్రమబద్ధీకరించారు. దీనివల్ల ఉత్పత్తి వ్యయం తగ్గింది. ఇది భారతీయ ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీ పడటానికి సహాయపడింది. పన్నుల విధానంలో పారదర్శకత పెరగడం వల్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెరిగాయి. కంపెనీలు భారతదేశాన్ని సురక్షితమైన స్థిరమైన పన్ను వ్యవస్థ కలిగిన దేశంగా గుర్తించాయి. జీఎస్?టీ ఫైలింగ్ విధానాన్ని సరళతరం చేయడం ద్వారా చిన్న వ్యాపారస్తులపై ఉన్న భారం తగ్గుముఖం పట్టింది. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పుంజుకోవడానికి తోడ్పడింది.

### టారిఫ్‌లు విధించినా అమెరికాకు పుంజుకున్న ఎగుమతులు

అమెరికా విధించిన 50 శాతం టారిఫ్‌లు పూర్తిగా అమల్లో ఉన్నప్పటికీ, 2025 నవంబర్ నెలలో అమెరికాకు భారత్ ఎగుమతులు ఆశ్చర్యకరంగా పెరిగాయి. తాజా గణాంకాల ప్రకారం, అక్టోబర్‌లో 6.3 బిలియన్ డాలర్లుగా ఉన్న భారత్ ఎగుమతులు, నవంబర్‌లో 7.0 బిలియన్ డాలర్లకు చేరడం గమనార్హం. గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ ప్రకారం, 2025లో ప్రారంభంలో భారత్ అమెరికా మధ్య సుంకాలు పరస్పర 10 శాతం అమల్లో ఉన్నాయి. ఏప్రిల్ నెలలో అమెరికాకు భారత్ ఎగుమతులు 8.4 బిలియన్ డాలర్లుగా ఉండగా, మే నెలలో అవి 8.8 బిలియన్ డాలర్లకు పెరిగాయి. జూన్, జూలై నెలల్లో ఈ వృద్ధి కొంత మందగించింది. ఆగస్టులో అమెరికా టారిఫ్‌లను ఒక్కసారిగా 10 శాతం నుంచి 25 శాతానికి, ఆ తర్వాత 50 శాతానికి పెంచడంతో, భారత్ ఎగుమతులు తీవ్రంగా పడిపోయాయి. ఆగస్టులో అవి 6.8 బిలియన్ డాలర్లకు తగ్గగా, సెప్టెంబర్‌లో 50 శాతం టారిఫ్‌లు పూర్తిగా అమల్లోకి రాగా, ఆ మాసంలో ఎగుమతులు 5.5 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. 2025లో అమెరికాకు భారత్ ఎగుమతుల కనిష్ట స్థాయిలో నమోదైంది సెప్టెంబర్‌లోనే కావడం గమనార్హం.అయితే అక్టోబర్, నవంబర్ నెలల్లో మళ్లీ ఎగుమతులు పెరిగాయని వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాస్తవ ఈటీవీ భారత్‌కు తెలిపారు. ఎలాంటి టారిఫ్ సడలింపులు లేనప్పటికీ, ఈ రెండు నెలల్లో ఎగుమతులు తిరిగి పెరగాయన్నారు. నవంబర్ నెలకు సంబంధించిన గణాంకాలు పూర్తిగా అందుబాటులోకి రాకపోయినా, స్మార్ట్‌ఫోన్లు, ఔషధాలు, పెట్రోలియం ఉత్పత్తులు వంటి టారిఫ్ మినహాయింపు లేదా సుంకాల ప్రభావం తక్కువగా ఉన్న వస్తువుల ఎగుమతులు పెరిగి ఉండొచ్చని ఆయన విశ్లేషించారు.అమెరికా సుంకాలు విధించినా భారత ఎగుమతులు పెరగడంతో ఇండియాకు సానుకూల అంశమని శ్రీవాస్తవ తెలిపారు. ఫలితంగా అమెరికాతో చర్చల్లో భారత్ బలమైన వాదనను వినిపించడానికి అవకాశం లభించిందన్నారు. ముఖ్యంగా, రష్యా నుంచి ముడిచమురు దిగుమతులను భారత్ గణనీయంగా తగ్గించడం ద్వారా, అమెరికా ప్రధాన అభ్యంతరాన్ని గౌరవించిందన్నారు. తద్వారా భారత్ 50 శాతం టారిఫ్‌ను వెంటనే 25 శాతానికి తగ్గించాలని అమెరికాను ఒప్పించడానికి అవకాశం భారత్‌కు ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

### భారత వృద్ధికి ఢోకా లేదు: ఆర్థిక నిపుణులు

గ్లోబల్ అనిశ్చితుల వేళ కేంద్రం తీసుకుంటున్న చర్యలు వల్ల భారత ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం అత్యంత సౌకర్యవంతమైన స్థితిలో ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. భారత వృద్ధిరేటు కొనసాగుతుందని, ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉండటంతో దేశం 'గోల్డిలాక్స్ పరిస్థితి'(అధిక వృద్ధి, తక్కువ ద్రవ్యోల్బణం నమోదయ్యే పరిస్థితినే గోల్డిలాక్స్ అంటారు)లోకి ప్రవేశించిందని ప్రధాని ఆర్థిక సలహా మండలి చైర్మన్ ప్రొఫెసర్ మహేంద్ర దేవ్ అన్నారు. ఈ విషయంపై ఆయన ఈటీవీ భారత్‌తో ప్రత్యేకంగా మాట్లాడారు.ఆర్థిక విధానాల పరంగా కూడా ప్రభుత్వం వృద్ధికి అనుకూలంగా పలు చర్యలు తీసుకుందని తెలిపారు. మూలధన వ్యయం గణనీయంగా పెరిగిందని, బడ్జెట్‌లో మూలధన వ్యయం వాటా సుమారు 12 శాతం నుంచి 22 శాతానికి పెరిగిందని పేర్కొన్నారు. సడలించిన ద్రవ్య విధానం (మానిటరీ పాలసీ)తో పాటు పెరిగిన ప్రభుత్వ ఖర్చులు కూడా వృద్ధిని ప్రోత్సహించడమే కాకుండా ద్రవ్యోల్బణాన్ని కూడా నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. మొత్తం మీద దేశ మాక్రో ఆర్థిక పరిస్థితి బలంగా ఉందని, కొన్ని గ్లోబల్ అనుశ్చితులు ఉన్నప్పటికీ రాబోయే సంవత్సరాల్లో కూడా భారత్ ఇదే వృద్ధిని కొనసాగించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.'దేశ ఆర్థిక వృద్ధి ప్రస్తుతం సురక్షిత స్థాయిలో ఉంది. ద్రవ్యోల్బణం కూడా తక్కువగా ఉండటం ఆర్థిక వ్యవస్థకు సానుకూల సంకేతం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనాల ప్రకారం, ఈ ఏడాది ద్రవ్యోల్బణం సుమారు 2 శాతం వద్ద ఉండే అవకాశం ఉంది. దీనివల్లే గత ఆరు నెలల్లో రిపో రేటును మొత్తం 1.25 శాతం మేర తగ్గించడానికి అవకాశం లభించింది. ఈ వడ్డీ రేట్ల తగ్గింపు పెట్టుబడులకు, వినియోగానికి ఊతమిస్తూ ఆర్థిక వృద్ధికి తోడ్పడుతుంది' ప్రధాని ఆర్థిక సలహా మండలి చైర్మన్, ప్రొఫెసర్ మహేంద్ర దేవ్ ఈటీవీ భారత్‌తో తెలిపారు.ఇదే అంశంపై నీతి ఆయోగ్ మాజీ ఉపాధ్యక్షుడు రాజీవ్ కుమార్ కూడా ఈటీవీ భారత్‌తో మాట్లాడారు. మాట్లాడుతూ, ట్రంప్ సంకాలు సహా అన్ని భౌగోళిక రాజకీయ అనిశ్చితులను భారత్ సమర్థంగా ఎదుర్కొందని అన్నారు. ఈ ఏడాది మొదటి రెండు త్రైమాసికాల్లో ఆర్థిక వృద్ధి 8 శాతం స్థాయిలో ఉండటంతో, రెండో అర్ధభాగంలో వృద్ధి రేటు స్వల్పంగా తగ్గే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు. అయినప్పటికీ, మొత్తం 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థిక వృద్ధి 7 శాతం మించుతుందని రాజీవ్ కూమార్ స్పష్టం చేశారు. దేశం ప్రస్తుతం సరైన దారిలోనే సాగుతోందని, మౌలిక వసతుల రంగంలో భారీగా జరిగిన అభివృద్ధి కార్పొరేట్లకే కాకుండా మొత్తం ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనకరంగా మారిందన్నారు. ఇదే విధంగా విధాన స్థిరత్వం కొనసాగితే, రాబోయే కొన్ని సంవత్సరాల పాటు కూడా భారత ఆర్థిక వ్యవస్థ ఇదే వృద్ధి పథంలో కొనసాగుతుందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.ఎగుమతుల్లో వృద్ధి, దేశీయంగా డిమాండ్అమెరికా టారిఫ్‌ల వల్ల అమెరికా మార్కెట్‌లో భారత్ కొంత ఎగుమతి వాటాను కోల్పోతున్నప్పటికీ, ఇతర దేశాలకు ఎగుమతులు పెరుగుతున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఏప్రిల్ నుంచి నవంబర్ 2025 వరకు భారత్ మొత్తం ఎగుమతులు 562 బిలియన్ డాలర్లకు చేరాయి. గత ఏడాది ఇదే కాలంలో 533 బిలియన్ డాలర్లుగా ఉండగా, ఈ ఏడాది 5.43 శాతం వృద్ధి నమోదైంది. ప్రపంచ వాణిజ్యంలో అనిశ్చితులు కొనసాగుతున్నప్పటికీ భారత్ ఎగుమతులు పెరగడం ఆర్థిక వ్యవస్థకు సానుకూల సంకేతంగా భావిస్తున్నారు.జీఎస్?టీ రేట్ల సరళీకరణతో ధరలు అందుబాటులోకి రావడం వల్ల దేశీయంగా వినియోగం పెరిగింది. ఈ పరిణామం దేశీయ ఆర్థిక వృద్ధికి దోహదపడిందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్?బీఐ) అభిప్రాయపడుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో వినియోంగా ఇంకా బలంగా కొనసాగుతుండగా, పట్టణ ప్రాంతాల్లో క్రమంగా పుంజుకుంటోందని ఆర్బీఐ అంచనా వేస్తోంది. ఇదే అంశంపై డిసెంబర్ 5న విడుదల చేసిన ద్రవ్య విధాన సమీక్ష ప్రకటనలో ఆర్?బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో పెట్టుబడుల కార్యకలాపాలు ఆరోగ్యకరంగా కొనసాగుతున్నాయన్నారు. ప్రైవేట్ పెట్టుబడులు ఊపందుకుంటున్నాయని ఆయన తెలిపారు. ఇది పరిశ్రమల రంగానికి బలమైన సంకేతమని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.గ్లోబల్ స్థాయిలో నెలకొన్న అనిశ్చితులు ఆర్థిక అంచనాలపై కొంత ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని ఆర్?బీఐ హెచ్చరించింది. అదే సమయంలో, వివిధ దేశాలతో కొనసాగుతున్న వాణిజ్య ఒప్పందాలు పూర్తయితే ఆర్థిక

# కొబ్బరి బోండం చెరకు రసం సమ్మర్‌లో ఏది బెస్ట్ డ్రింక్



వేసవి ఎండల్లో ఎటు చూసినా కొబ్బరి నీరు, చెరకు రసం బండ్లు కనిపిస్తాయి. ఈ రెండు పానీయాలు విభిన్న ఆరోగ్య లాభాలను అందిస్తాయి. కొందరు దాహం తీర్చుకోవడానికి నీటితో పాటు పండ్ల రసాలు, శీతల పానీయాలు తాగుతారు. అయప్పటికీ, వేసవిలో ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇచ్చేవారు కొబ్బరి నీరు, చెరకు రసం వంటి సహజ పానీయాలను ఎంచుకుంటారు. కూల్ డ్రింక్స్‌తో పోల్చితే ఈ రెండు శరీరానికి ఉత్తమం. అయినప్పటికీ, ఈ రెండిటిలో ఏది ఆరోగ్యానికి మేలు చేస్తుందో తెలుసుకోవాలి. ఈ పానీయాలు దాహాన్ని తీర్చడమే కాక, శరీరానికి అనేక పోషక ప్రయోజనాలను అందిస్తాయి. వేసవి ఎండలు మండుతున్నప్పుడు శరీరాన్ని చల్లగా, హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం అవసరం. కొబ్బరి నీరు, చెరకు రసం వంటి సహజ పానీయాలు దాహం తీర్చడమే కాక, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ రెండింటిలో ఏది వేసవిలో ఉత్తమ ఎంపిక? పోషక విలువలు, ఆరోగ్య లాభాల ఆధారంగా విశ్లేషిద్దాం.

### కొబ్బరి నీరు..

కొబ్బరి నీరు (100 మి.లీ.) సుమారు 19 కేలరీలు కలిగి తక్కువ శక్తిని అందిస్తుంది. పొటాషియం (250 మి.గ్రా.), సోడియం (45 మి.గ్రా.), మెగ్నీషియం (25 మి.గ్రా.) వంటి ఎలక్ట్రోలైట్‌లు సమృద్ధిగా ఉంటాయి. చక్కెర 3-4 గ్రాములు మాత్రమే కలిగి బరువు నిర్వహణ, మధుమేహం ఉన్నవారికి అనుకూలం. విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్స్ కొద్దిగా ఉండి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మూత్రపిండాల ఆరోగ్యం, రక్తపోటు నియంత్రణకు తోడ్పడుతుంది. వేసవిలో చెమటతో కోల్పోయిన ద్రవాలను త్వరగా పునరుద్ధరిస్తుంది. చర్మాన్ని తేమగా, ప్రకాశవంతంగా ఉంచుతుంది. కార్బోహైడ్రేట్స్ (3.7 గ్రా.) తక్కువగా ఉండటం వల్ల త్వరిత శక్తి అందించదు.

### చెరకు రసం..

చెరకు రసం (100 మి.లీ.) సుమారు 70-80 కేలరీలు అందిస్తుంది. సహజ చక్కెరలు (13-15 గ్రాములు) ఎక్కువగా ఉండి తక్షణ శక్తిని అందిస్తాయి. ఇనుము (0.4 మి.గ్రా.), కాల్షియం (11 మి.గ్రా.), పొటాషియం (150 మి.గ్రా.) కలిగి రక్త ఆరోగ్యం, రోగనిరోధక శక్తికి సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్స్, విటమిన్ బి కాంప్లెక్స్ కొద్దిగా ఉంటాయి. వేసవిలో అలసట నివారించడానికి రిఫ్రెష్‌మెంట్ డ్రింక్‌గా ప్రాచుర్యం. అధిక చక్కెర కంటెంట్ రక్తంలో గ్లూకోస్ స్థాయిలను పెంచుతుంది. మధుమేహం, కేలరీలు పరిమితం చేసేవారికి అనుచితం. అతిగా తీసుకుంటే బరువు పెరుగుటకు కారణమవుతుంది. నీటి శాతం (90%) ఎక్కువగా ఉండి హైడ్రేషన్‌కు తోడ్పడుతుంది.

### పోషకాల్లో ఏది బెస్ట్..?

కొబ్బరి నీరు అధిక ఎలక్ట్రోలైట్‌లు (పొటాషియం 600-700 మి.గ్రా., సోడియం 45 మి.గ్రా.) కలిగి శారీరక శ్రమ, వేడి వాతావరణంలో కోల్పోయిన ద్రవాలను త్వరగా పునరుద్ధరిస్తుంది. తక్కువ చక్కెర (11 గ్రా./కప్పు), కేలరీలు (45 కేలరీలు/కప్పు) కలిగి బరువు నియంత్రణకు అనువైనది. చెరకు రసం నీటి శాతం (90%) ఎక్కువగా ఉన్నప్పటికీ, తక్కువ ఎలక్ట్రోలైట్‌లు (పొటాషియం 200-300 మి.గ్రా., సోడియం 10-20 మి.గ్రా.) కలిగి హైడ్రేషన్‌లో కొంత నెమ్మదిగా పనిచేస్తుంది. అధిక చక్కెర (30-40 గ్రా./కప్పు), కేలరీలు (150-200 కేలరీలు/కప్పు) కలిగి త్వరిత శక్తిని అందిస్తుంది. మధుమేహం ఉన్నవారికి రక్త గ్లూకోస్ స్థాయిలు పెరిగే ప్రమాదం ఉంది.

### ఎవరికి ఏది సరిపోతుంది?

కొబ్బరి నీరు రోజువారీ హైడ్రేషన్, తక్కువ చక్కెర అవసరమైనవారికి, మధుమేహం ఉన్నవారికి, బరువు తగ్గాలనుకునేవారికి ఉత్తమం. శారీరక శ్రమ తర్వాత ఎలక్ట్రోలైట్‌లను పునరుద్ధరించడానికి అనువైనది. చెరకు రసం చురుకైన వ్యక్తులకు, అలసట సమయంలో త్వరిత శక్తి కోరుకునేవారికి అనుకూలం. అధిక చక్కెర కారణంగా వారానికి 3-4 సార్లు పరిమితంగా తీసుకోవడం మంచిది. రోడ్డు పక్కన తయారయ్యే చెరకు రసం విషయంలో పరిశుభ్రతపై శ్రద్ధ అవసరం.

# ఖాళీ కడుపుతో అరటిపండు ఇలా తింటే ఎవ్వరికీ తెలియని లాభాలు బోలెడు





అన్ని కాలాలు, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే ఫ్రూట్ అరటి పండు. అందుకే దీనిని పేదవాడి యాపిల్ అని కూడా అంటారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందించే అద్భుత ఫలం అరటి పండు. అయితే, అరటి పండును కొన్ని రకాల పదార్థాలను కలిపి తినటం వల్ల ఎవరూ ఊహించని ఫలితాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ప్రతి రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో అరటి పండు నల్ల మిరియాలు కలిపి తినటం వల్ల బోలెడన్నీ లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అరటి పండ్లలో ట్రిప్టోఫోన్ అనే ఎమైనో ఆసిడ్ ఉంటుంది. ఇది సెరిటోనిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. మిరియాలు మానసిక అలసటను తగ్గిస్తాయి. ఒత్తిడిని దూరం చేస్తాయి. నల్ల మిరియాల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అరటితో కలిపి తింటే చర్మానికి కావాల్సిన పోషణ లభిస్తుంది. అరటి పండ్లలో ట్రిప్టోఫోన్ అనే ఎమైనో ఆసిడ్ ఉంటుంది. ఇది సెరిటోనిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. మిరియాలు మానసిక అలసటను తగ్గిస్తాయి. ఒత్తిడిని దూరం చేస్తాయి. నల్ల మిరియాల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అరటితో కలిపి తింటే చర్మానికి కావాల్సిన పోషణ లభిస్తుంది.

**1 / 5**

ఖాళీ కడుపుతో అరటి పండు-మిరియాలు కలిపి తింటే జీర్ణ సమస్యలు దూరం అవుతాయి. అరటిలోని ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నల్ల మిరియాల్లోని పోషకాలు గ్యాస్ట్రిక్ రసాలను ప్రేరేపిస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అరటి, మిరియాలు కలిపి తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి. ఖాళీ కడుపుతో అరటి పండు-మిరియాలు కలిపి తింటే జీర్ణ సమస్యలు దూరం అవుతాయి. అరటిలోని ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నల్ల మిరియాల్లోని పోషకాలు గ్యాస్ట్రిక్ రసాలను ప్రేరేపిస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అరటి, మిరియాలు కలిపి తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి.

**2 / 5**

నల్ల మిరియాల్లో పెపైరిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీవక్రియ రేటు పెంచుతుంది. నల్ల మిరియాలు తింటే కొవ్వు సులువుగా విచ్ఛిన్నం అవుతుంది. అరటి-మిరియాలు కలిపి తింటే బరువు తగ్గొచ్చు. అరటిలోని ఫైబర్ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. నల్ల మిరియాలు జీర్ణ స్రావాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో మలబద్ధకం తగ్గుతుంది. నల్ల మిరియాల్లో పెపైరిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీవక్రియ రేటు పెంచుతుంది. నల్ల మిరియాలు తింటే కొవ్వు సులువుగా విచ్ఛిన్నం అవుతుంది. అరటి-మిరియాలు కలిపి తింటే బరువు తగ్గొచ్చు. అరటిలోని ఫైబర్ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. నల్ల మిరియాలు జీర్ణ స్రావాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో మలబద్ధకం తగ్గుతుంది.



**3 / 5**

అరటిపండ్లు తింటే కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటిపండ్లు- మిరియాలు కలిపి తింటే శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. బాడీ డీటాక్సిఫికేషన్‌లో సాయపడతాయి. అరటి పండ్లు-మిరియాలు కలిపి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. మిరియాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. దీంతో డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. అరటిపండ్లు తింటే కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటిపండ్లు- మిరియాలు కలిపి తింటే శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. బాడీ డీటాక్సిఫికేషన్‌లో సాయపడతాయి. అరటి పండ్లు-మిరియాలు కలిపి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. మిరియాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. దీంతో డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది.

**4 / 5**

అరటి పండు- మిరియాలు కలిపి తీసుకుంటే బరువు తగ్గేందుకు అవకాశం లభిస్తుంది. ఖాళీ కడుపుతో ఈ రెండిటీని కలిపి తీసుకుంటే ఊబకాయం సమస్య ఉండదు. అరటి-మిరియాలు కలిపి తీసుకుంటే మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటి తింటే సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఉత్సాహంగా ఉండొచ్చు. అరటి పండు మిరియాలు కలిపి తీసుకుంటే బరువు తగ్గేందుకు అవకాశం లభిస్తుంది. ఖాళీ కడుపుతో ఈ రెండిటీని కలిపి తీసుకుంటే ఊబకాయం సమస్య ఉండదు. అరటి-మిరియాలు కలిపి తీసుకుంటే మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటి తింటే సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఉత్సాహంగా ఉండొచ్చు.

# మజ్జిగలో ఇది ఒక్కస్పూన్ కలుపుకొని తాగితే చాలు బొడ్డు చుట్టూ కొవ్వు కొవ్వొత్తిలా కరగాల్సిందే



మజ్జిగ శరీర వేడిని తగ్గించి బాడీని చల్లబరుస్తుంది. మజ్జిగ దాహాన్ని తీర్చడమే కాకుండా శరీరానికి అవసరమయ్యే సోడియం, క్యాల్షియంను అందిస్తుంది. ఇవి శరీరానికి శక్తిని అందించి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అనేక అనారోగ్య సమస్యల నుంచి దూరంగా ఉంచుతాయి. దీంతో ఆరోగ్యం మెరుగుపడుతుంది. అయితే, ఇన్ని లాభాలున్న మజ్జిగను అల్లంతో కలిపి తీసుకుంటే రెట్టింపు లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఒక గ్లాస్ మజ్జిగలో 1 టీస్పూన్ అల్లం రసం కలిపి, కొద్దిగా జీలకర్ర పొడి, నిమ్మరసం వేసి మిక్స్ చేయాలి. చల్లగా తాగితే మరింత లాభదాయకం అంటున్నారు ఆరోగ్యనిపుణులు. వేసవిలో మజ్జిగ ఒక గొప్ప పానీయం అంటున్నారు. ఇది లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉందని చెబుతున్నారు. ఒక గ్లాస్ మజ్జిగలో 1 టీస్పూన్ అల్లం రసం కలిపి, కొద్దిగా జీలకర్ర పొడి, నిమ్మరసం వేసి మిక్స్ చేయాలి. చల్లగా తాగితే మరింత లాభదాయకం అంటున్నారు ఆరోగ్యనిపుణులు. వేసవిలో మజ్జిగ ఒక గొప్ప పానీయం అంటున్నారు. ఇది లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉందని చెబుతున్నారు.

**1 / 5**

అల్లం మజ్జిగ వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు నివారించడంలో ఇది మంచి శీతల పానీయం. మజ్జిగలో ప్రోబయాటిక్స్ ఉండటంతో జీర్ణవ్యవస్థ బలపడుతుంది. అల్లం కలిపి తాగితే అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. అల్లం మజ్జిగ వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు నివారించడంలో ఇది మంచి శీతల పానీయం. మజ్జిగలో ప్రోబయాటిక్స్ ఉండటంతో జీర్ణవ్యవస్థ బలపడుతుంది. అల్లం కలిపి తాగితే అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి.

**2 / 5**

అల్లంలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవికాలంలో ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది. మజ్జిగ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే మంచి సహజ పానీయం. వేసవిలో డిహైడ్రేషన్ గా ఉన్నప్పుడు ఇది తాగడం చాలా మంచిది. అల్లంలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవికాలంలో ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది. మజ్జిగ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే మంచి సహజ పానీయం. వేసవిలో డిహైడ్రేషన్ గా ఉన్నప్పుడు ఇది తాగడం చాలా మంచిది.

**3 / 5**

అల్లం మజ్జిగ పొట్టలో మంటను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, గ్యాస్ట్రిక్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ తక్కువ కేలరీలతో ఉండటంతో బరువు తగ్గే వారికి ఇది మంచి ఎంపిక. అల్లం మెటబాలిజాన్ని పెంచి కొవ్వు కరిగించడంలో సహాయపడుతుంది. అల్లం మజ్జిగ పొట్టలో మంటను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, గ్యాస్ట్రిక్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ తక్కువ కేలరీలతో ఉండటంతో బరువు తగ్గే వారికి ఇది మంచి ఎంపిక. అల్లం మెటబాలిజాన్ని పెంచి కొవ్వు కరిగించడంలో సహాయపడుతుంది.

**4 / 5**

పాలతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ, ఇది ప్రోటీన్, కాల్షియం ఎక్కువగా వుంటుంది. అంతే కాకుండా, మజ్జిగలో సోడియం, పొటాషియం, భాస్వరం, విటమిన్లు తక్కువ మొత్తంలో ఉంటాయి. మిక్సర్ జార్‌లో కొద్దిగా పెరుగు వేసి, చిన్న అల్లం ముక్కను మెత్తగా కోసి, అవసరమైనంత ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత ఒక గ్లాసులోకి తీసుకుని తాగాలి. అవసరమైతే, జీలకర్ర పొడిని కలుపుకోవచ్చు. పాలతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ, ఇది ప్రోటీన్, కాల్షియం ఎక్కువగా వుంటుంది. అంతే కాకుండా, మజ్జిగలో సోడియం, పొటాషియం, భాస్వరం, విటమిన్లు తక్కువ మొత్తంలో ఉంటాయి. మిక్సర్ జార్‌లో కొద్దిగా పెరుగు వేసి, చిన్న అల్లం ముక్కను మెత్తగా కోసి, అవసరమైనంత ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత ఒక గ్లాసులోకి తీసుకుని తాగాలి. అవసరమైతే, జీలకర్ర పొడిని కలుపుకోవచ్చు.

# ఫ్రీజ్‌లో తరచుగా ఐస్ పేరుకుపోతుందా ఇలా తొలగించండి బెస్ట్ ట్రిక్స్



వేసవి కాలంలో రిఫ్రిజిరేటర్ల వాడకం మరింత పెరిగింది. నీటిని చల్లబరచడానికి రిఫ్రిజిరేటర్‌ను సాధారణంగా ఉపయోగిస్తారు. కానీ మీ ఫ్రిజ్ కొంచెం పాతదైతే, దాని ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవచ్చని మీరు చాలాసార్లు గమనించి ఉంటారు. ఈ సమస్య చాలా సాధారణం. కానీ ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయినప్పుడు దానిని తొలగించడం కష్టమవుతుంది. సాధారణంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవడం చూస్తూనే ఉంటాము. ఇలాంటి సమస్య ఎక్కువగా పాత రిఫ్రిజిరేటర్లలో కనిపిస్తుంది. అధికంగా మంచు పేరుకుపోవడం వల్ల, రిఫ్రిజిరేటర్ స్థలం తగ్గుతుంది. అందుకే ఇంట్లో రిఫ్రిజిరేటర్‌లో మంచు పేరుకుపోవడం సమస్యను ఎలా పరిష్కరించవచ్చో తెలుసుకుందాం. సాధారణంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవడం చూస్తూనే ఉంటాము. ఇలాంటి సమస్య ఎక్కువగా పాత రిఫ్రిజిరేటర్లలో కనిపిస్తుంది. అధికంగా మంచు పేరుకుపోవడం వల్ల, రిఫ్రిజిరేటర్ స్థలం తగ్గుతుంది. అందుకే ఇంట్లో రిఫ్రిజిరేటర్‌లో మంచు పేరుకుపోవడం సమస్యను ఎలా పరిష్కరించవచ్చో తెలుసుకుందాం.

**1 / 6**

గోరువెచ్చని నీటిని వాడండి: డీఫ్రాస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి మీరు రిఫ్రిజిరేటర్‌లో వెచ్చని నీటిని ఉంచవచ్చు. ఆవిరి బయటకు వెళ్ళినప్పుడు మంచు కరగడం ప్రారంభమవుతుంది. ఒక బకెట్, కుండ లేదా పాన్‌లో వేడి నీటిని నింపి, ఫ్రీజర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి తలుపు మూసివేయండి. గోరువెచ్చని నీటిని వాడండి: డీఫ్రాస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి మీరు రిఫ్రిజిరేటర్‌లో వెచ్చని నీటిని ఉంచవచ్చు. ఆవిరి బయటకు వెళ్ళినప్పుడు మంచు కరగడం ప్రారంభమవుతుంది. ఒక బకెట్, కుండ లేదా పాన్‌లో వేడి నీటిని నింపి, ఫ్రీజర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి తలుపు మూసివేయండి.

**2 / 6**

డీఫ్రాస్ట్ డ్రెయిన్ శుభ్రం చేయడం మర్చిపోవద్దు: చాలా రిఫ్రిజిరేటర్ల ఉపరితలంపై ఒక డ్రెయిన్ ఉంటుంది. అది రిఫ్రిజిరేటర్ నుండి మురికి నీటిని బయటకు పంపుతుంది. ఈ గొట్టం మూసుకుపోతే మీ రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువ మంచు పేరుకుపోవచ్చు. దీన్ని నివారించడానికి ప్రతిరోజూ రిఫ్రిజిరేటర్‌ను శుభ్రం చేస్తూ ఉండండి. అలాగే మురికిని తొలగించండి. మంచును కరిగించడానికి మీరు రిఫ్రిజిరేటర్ తలుపు తెరిచి ఉంచవచ్చు. కానీ శుభ్రం చేసే ముందు ఫ్రిజ్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి. డీఫ్రాస్ట్ డ్రెయిన్ శుభ్రం చేయడం మర్చిపోవద్దు: చాలా రిఫ్రిజిరేటర్ల ఉపరితలంపై ఒక డ్రెయిన్ ఉంటుంది. అది రిఫ్రిజిరేటర్ నుండి మురికి నీటిని బయటకు పంపుతుంది. ఈ గొట్టం మూసుకుపోతే మీ రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువ మంచు పేరుకుపోవచ్చు. దీన్ని నివారించడానికి ప్రతిరోజూ రిఫ్రిజిరేటర్‌ను శుభ్రం చేస్తూ ఉండండి. అలాగే మురికిని తొలగించండి. మంచును కరిగించడానికి మీరు రిఫ్రిజిరేటర్ తలుపు తెరిచి ఉంచవచ్చు. కానీ శుభ్రం చేసే ముందు ఫ్రిజ్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి.

**3 / 6**

మంచును కరిగించడానికి హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించడం: మంచును కరిగించడానికి ఫ్యాన్ లేదా హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించండి. మీ ఇల్లు వెచ్చగా ఉంటే గాలి మంచును కరిగించడానికి సహాయపడుతుంది. మంచును త్వరగా కరిగించడానికి మీరు ఫ్రీజర్ లోపల హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించవచ్చు. మంచును కరిగించడానికి హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించడం: మంచును కరిగించడానికి ఫ్యాన్ లేదా హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించండి. మీ ఇల్లు వెచ్చగా ఉంటే గాలి మంచును కరిగించడానికి సహాయపడుతుంది. మంచును త్వరగా కరిగించడానికి మీరు ఫ్రీజర్ లోపల హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించవచ్చు.

**4 / 6**

ఫ్రీజర్ తలుపు మూసి ఉంచండి: మీ ఫ్రీజర్‌లో అవసరమైన దానికంటే ఎక్కువ మంచు పేరుకుపోతుంటే దానిలో ఎక్కువ తేమ పేరుకుపోయి ఉండవచ్చు. బయటి నుండి తేమ రిఫ్రిజిరేటర్‌లోకి ప్రవేశించకుండా నిరోధించడానికి పగటిపూట రిఫ్రిజిరేటర్‌ను వీలైనంత తక్కువగా తెరవండి. తరచుగా ఫ్రిజ్ తెరవడం వల్ల వెచ్చని గాలి లోపలికి వస్తుంది. ఇది లోపల ఉన్న చల్లని గాలితో కలిసి తేమను సృష్టిస్తుంది. తరువాత అది మంచుగా మారుతుంది. అందుకే అవసరమైనప్పుడు మాత్రమే ఫ్రిజ్ తెరవండి. అలాగే ఫ్రీజర్‌లో సరైన ఉష్ణోగ్రతను సెట్ చేయండి. మీ ఫ్రీజర్ చాలా చల్లగా ఉంటే దాని ఉష్ణోగ్రతను తక్కువ స్థాయికి సెట్ చేయండి. ఫ్రీజర్ తలుపు మూసి ఉంచండి: మీ ఫ్రీజర్‌లో అవసరమైన దానికంటే ఎక్కువ మంచు పేరుకుపోతుంటే దానిలో ఎక్కువ తేమ పేరుకుపోయి ఉండవచ్చు. బయటి నుండి తేమ రిఫ్రిజిరేటర్‌లోకి ప్రవేశించకుండా నిరోధించడానికి పగటిపూట రిఫ్రిజిరేటర్‌ను వీలైనంత తక్కువగా తెరవండి. తరచుగా ఫ్రిజ్ తెరవడం వల్ల వెచ్చని గాలి లోపలికి వస్తుంది. ఇది లోపల ఉన్న చల్లని గాలితో కలిసి తేమను సృష్టిస్తుంది. తరువాత అది మంచుగా మారుతుంది. అందుకే అవసరమైనప్పుడు మాత్రమే ఫ్రిజ్ తెరవండి. అలాగే ఫ్రీజర్‌లో సరైన ఉష్ణోగ్రతను సెట్ చేయండి. మీ ఫ్రీజర్ చాలా చల్లగా ఉంటే దాని ఉష్ణోగ్రతను తక్కువ స్థాయికి సెట్ చేయండి.

**5 / 6**

ఫ్రీజర్‌ను ఖాళీగా ఉంచవద్దు: ఫ్రీజర్‌ను ఎప్పుడూ ఖాళీగా ఉంచవద్దు. దానిలో ఒక పాన్ నీరు లేదా ఏదైనా ఇతర అవసరమైన వస్తువులను ఉంచండి. ఎందుకంటే ఫ్రీజర్ ఖాళీగా ఉండి ఫ్రీజర్ నడుస్తుంటే దాని చల్లని గాలి స్వయంచాలకంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయేలా చేస్తుంది. ఫ్రీజర్‌ను ఖాళీగా ఉంచవద్దు: ఫ్రీజర్‌ను ఎప్పుడూ ఖాళీగా ఉంచవద్దు. దానిలో ఒక పాన్ నీరు లేదా ఏదైనా ఇతర అవసరమైన వస్తువులను ఉంచండి. ఎందుకంటే ఫ్రీజర్ ఖాళీగా ఉండి ఫ్రీజర్ నడుస్తుంటే దాని చల్లని గాలి స్వయంచాలకంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయేలా చేస్తుంది.

# చిన్నచూపు చూసేరు మందులకన్నా పవర్‌ఫుల్ బ్రహ్మాస్త్రం కాన్సర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు సైతం పరారే



వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. దీన్ని పవర్‌ఫుల్ మసాలా దినుసుగా పేర్కొంటారు.. వెల్లుల్లి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు..

**ఈ వివరాలను తెలుసుకోండి..**

వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. దీన్ని పవర్‌ఫుల్ మసాలా దినుసుగా పేర్కొంటారు.. వెల్లుల్లి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకోండి.. ఎన్నో పోషకాలు దాగున్న వెల్లుల్లిని రోజూ తినడం వల్ల మన రోగనిరోధక శక్తి బలపడుతుంది. ఇది కాలానుగుణ వ్యాధుల నుండి మనల్ని రక్షిస్తుంది. ఎందుకంటే వెల్లుల్లిలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. మీ రెగ్యులర్ డైట్‌లో వెల్లుల్లిని చేర్చుకోవడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఏంటో తెలుసుకోండి..

**వెల్లుల్లి తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు..**

వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ ఆరోగ్యానికి మంచిది. వెల్లుల్లిని మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి.. ఇది జలుబు, దగ్గు నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. ఇది వైరల్, ఫంగల్ ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.. అనేక ఆరోగ్య సమస్యల నుంచి మనల్ని రక్షిస్తుంది. వెల్లుల్లి మన గుండె ఆరోగ్యానికి కూడా మంచిది. ఎందుకంటే ఇది రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు వెల్లుల్లిని తీసుకోవాలి.. ఎందుకంటే ఇది చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. ఇది రక్తం గడ్డకట్టడాన్ని నివారించడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లి తినడం వల్ల కలిగే శోథ నిరోధక లక్షణాలు ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షిస్తాయి. ఆర్థరైటిస్, డయాబెటిస్, కీళ్ల నొప్పులు ఉన్నవారు ముఖ్యంగా వెల్లుల్లిని తమ ఆహారంలో చేర్చుకోవాలి. ఇందులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కణ నష్టం నుండి రక్షిస్తుంది. ఆక్సీకరణ నష్టాన్ని కూడా నివారిస్తుంది. ఇది క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులతో కూడా పోరాడుతుంది. వెల్లుల్లి జీర్ణ ఆరోగ్యానికి మంచిది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను కలిగి ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన ప్రేగు కదలికలకు మద్దతు ఇస్తుంది. ఇది కడుపులో గ్యాస్, అజీర్ణాన్ని తగ్గిస్తుంది. ఇది మంచి డీటాక్స్ లాగా పనిచేస్తుంది. వెల్లుల్లి యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంది. చర్మ సమస్యలు, మొటిమలతో పోరాడుతుంది. ముఖం మీద ముడతలు తొలగిపోతాయి. వెల్లుల్లి వినియోగం జీవక్రియ రేటును పెంచుతుంది.

Published by R.S ROSHINE Printed by R.S. ROSHINE On behalf of R.S. ROSHINE Printed at J.M. Process, No 29, V.N. Doss Road, BorderThottam, Mount Road, Chennai - 600002. and Published From NO. 42/62, Buchammal Street, 1st Floor, New Washermenpet, Tondiarpet, Chennai, Tamilnadu - 600081. Editor: R.S. ROSHINE .